# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : మహేష్ యాదవ్ సంపుటి - 13 సంచిక -60 పేజీలు - 12 వెల -06/-

02 ఆదివారం మార్చి 2025


## ప్రపంచమంతా మన ఉత్పత్తులు

భారత ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తమవుతూ అంతటా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

-ఆవిష్కరణలకు వేదికగా భారత్

-ఎన్ఎక్స్ టీ సదస్సులో ప్రధాని మోదీ

2 లో




ఎన్ఎక్స్ టీ సదస్సులో శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేతో నరేంద్రమోదీ

దిల్లీ: భారత ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తమవుతూ అంతటా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. 'స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం' అన్న తన ప్రచారం ఫలితమిస్తోందన్నారు. దిల్లీలో శనివారం జరిగిన ఎన్ఎక్స్ సదస్సులో 'న్యూస్ ఎక్స్ వరల్డ్' ఛానల్ ప్రారంభమైంది.

## కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్




**కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు పీసీసీ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ప్రకటించారు.**

హైదరాబాద్: కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు పీసీసీ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆయన శనివారం పార్టీ తరపున ఉత్తర్వులు జారీ చేశారు. 'పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఎందుకు చర్యలు తీసుకోరాదో చెప్పాలని గత నెల 5న మీకు షోకాజ్ నోటీసు ఇచ్చాం.

వివరాలు 2 లో

## మూడు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపైకి చంద్రబాబు,



దాదాపు మూడు దశాబ్దాల తర్వాత తోడల్లుళ్లు ఒకే వేదికపైకి రాబోతున్నారు. మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. 6న విశాఖలో దగ్గుబాటి రచించిన పుస్తకావిష్కరణ అమరావతి: దాదాపు మూడు దశాబ్దాల తర్వాత తోడల్లుళ్లు ఒకే వేదికపైకి రాబోతున్నారు. మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ నెల 6న విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో ఆ కార్యక్రమం జరగనుంది. చంద్రబాబు, దగ్గుబాటి కొన్నేళ్లుగా కుటుంబ కార్యక్రమాల్లో కలుస్తున్నా, ఇద్దరూ ఒకే బహిరంగ వేదికపైకి రావడం 30 ఏళ్లలో ఇదే మొదటిసారి. దగ్గుబాటి ఇటీవలే ఉండవల్లిలో చంద్రబాబు నివాసానికి వెళ్లి... పుస్తకావిష్కరణ సభకు ఆహ్వానించారు. ప్రపంచచరిత్ర పుస్తకాన్ని తెలుగు, ఆంగ్లభాషల్లో ప్రచురించారు. తెలుగు పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, ఆంగ్ల పుస్తకాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆవిష్కరించనున్నారు. ఎంపీ, దగ్గుబాటి వెంకటేశ్వరరావు సతీమణి పురందేశ్వరి పుస్తకావిష్కరణ సభను నిర్వహించనున్నారు.

## నెలవంక దర్శనం.. రంజాన్ మాసం ప్రారంభం



2 లో

హైదరాబాద్లో ముస్లిం సోదరులు శనివారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసం ఆరంభ సంబరాలు చేసుకున్నారు. ఆదిలాబాద్ ఫిరోస్ మసీదు వద్ద కనిపించిన నెలవంక చార్మినార్, : హైదరాబాద్లో ముస్లిం సోదరులు శనివారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసం ఆరంభ సంబరాలు చేసుకున్నారు. మక్కా మసీదుతోపాటు లాడ్బజార్ సమీప మహబూబ్ చౌక్ (ముర్గీచౌక్) మసీదులను శోభాయమానంగా అలంకరించారు. శనివారం రాత్రి 7.30 గంటలకు ఆకాశంలో నెలవంక కనిపించడంతో మక్కామసీదు నుంచి రంజాన్ మాసం సైరన్ మోతలు వినిపించాయి. రాత్రి 9.30 గంటలకు తరావీ నమాజ్ను ఆ మసీదు కతీబ్ మౌలానా హాఫీజ్ రిజ్వాన్ కురేషి నిర్వహించారు. ఆదివారం నుంచి రంజాన్ ఉపవాసదీక్షలు ప్రారంభమవుతాయి.

## ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం



వివరాలు 2 లో

- ఎవరినీ ఉపేక్షించవద్దు
- హైదరాబాద్కు మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయండి
- సీఎం రేవంత్రెడ్డి ఆదేశం

హైదరాబాద్: సరైన ధరలకు ఇసుకను సరఫరా చేస్తే.. వినియోగదారులు అక్రమ రవాణాపై అధారపడరని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ) అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇసుకతో పాటు ఖనిజాల అక్రమ తవ్వకాలు, సరఫరాపై ఉక్కుపాదం మోపాలని మైనింగ్ శాఖకు స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) లో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఇసుక రీచ్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు సరఫరాపై పలు సూచనలు చేశారు. "నీటిపారుదల, ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్తో పాటు ఇతర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ ద్వారానే ఇసుక సరఫరా చేసే విధంగా చూడాలి. పెద్ద నిర్మాణ సంస్థలకు కూడా ఈ సంస్థ నుంచే ఇసుకను అందించాలి.

## మంచుమేటల్లో ఇంకా నలుగురు



- ఎవరినీ ఉపేక్షించవద్దు
- హైదరాబాద్కు మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు
- ఏర్పాటు చేయండి
- సీఎం రేవంత్రెడ్డి ఆదేశం

2 లో

## పోసానీ..ఏమిటీ పని?



2 లో

- ఛాతీలో నొప్పంటూ హడావుడి
- ఆకేపాటి కలిశాక డ్రామా
- అనారోగ్యం లేదని తేల్చిన వైద్యులు

కడప రిమ్స్ ఆసుపత్రి నుంచి పోసాని కృష్ణమురళిని రాజంపేట సబ్ జైలుకు తరలిస్తున్న పోలీసులు

కడప: సినీనటుడు, వైకాపా నేత పోసాని కృష్ణమురళి.. జైళ్ల అధికారులు, పోలీసులను ముప్పుతిప్పలు పెట్టారు. అనారోగ్యంగా ఉందంటూ వారిని కంగారుపెట్టగా వైద్యపరీక్షల్లో నాటకమని తేలిపోయింది. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని తనకు శనివారం ఉదయం నుంచి ఛాతీలో నొప్పిగా ఉందంటూ జైలు సిబ్బందికి చెప్పారు.

## కష్టపడిన జన సైనికులకు గుర్తింపు

2 లో

- అందుకు ఆవిర్భావ సభే వేదిక
- పిఠాపురంలో ఈ నెల 14న పండగలా నిర్వహణ
- సన్నాహక సమావేశంలో నాదెండ్ల మనోహర్



ఆవిర్భావ సభ పోస్టర్ను ఆవిష్కరిస్తున్న మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ప్రజాపద్దుల సంఘం చైర్మన్ రామాంజనేయులు, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, జనసేన నాయకులు కాకినాడ,, కాకినాడ నగరం: కష్టపడి జెండా మోసి.. జనసేన, పవన్కల్యాణ్ విజయానికి కృషిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడానికి పిఠాపురంలో ఈ నెల 14న నిర్వహించే పండగే... ఆవిర్భావసభ అని పార్టీ పీఏసీ చైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సభ నిర్వహణ కమిటీలతో కాకినాడలోని కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. 254 మందితో వేసిన 14 కమిటీలు... అందరినీ సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ నెల 8న కాకినాడలో కంట్రోల్రూం పెట్టి, ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. ప్రజలకోసం పోరాటం ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన వ్యక్తి దుర్మార్గ పాలనతో రాష్ట్రానికి నష్టం కలిగించారని మాజీ సీఎం జగన్ ను ఉద్దేశించి నాదెండ్ల విమర్శించారు. ఆనాడు ప్రశ్నిస్తే కేసులతో భయపెట్టారని.. అలాంటి పరిస్థితుల్లో జనసేన ప్రజల కోసం పోరాడిందన్నారు. మరో పదిహేనేళ్లు కూటమే అధికారంలో ఉండాలని అసెంబ్లీ సాక్షిగా పవన్కల్యాణ్ చెప్పిన విషయాన్ని నాదెండ్ల గుర్తుచేశారు. 'మనం సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. అంతా కలిసి సమన్వచేసుకుందాం.

## ఉక్రెయిన్ ఆవేదనను వినండి: జెలెన్ స్కీ



2 లో

ఇంటర్నెట్ డెస్క్: అమెరికా, ఉక్రెయిన్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, జెలెన్స్కీ (%వశ్రీవఅంఎఎ%)ల మధ్య మీడియా ఎదుటే వాగ్వాదం నెలకొనడంతో అగ్రరాజ్యంతో ఖనిజాల తవ్వకం ఒప్పందం చేసుకోకుండానే జెలెన్ స్కీ వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో ఆయన తన దేశ ప్రజలను ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. అందులో ఉక్రెయిన్ ఆవేదనను వినాలని ప్రపంచ దేశాలను కోరారు. తమ గళాన్ని వినడం, మర్చిపోవద్దని అన్నారు. ఉక్రెయిన్ లోని ప్రజలు తాము ఒంటరి కాదని గుర్తించుకోవడం ముఖ్యమన్నారు. తమ ఆలోచనలు, ఆసక్తులను ప్రతిదేశం గుర్తిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ఓవల్ ఆఫీస్లో ట్రంప్నకు జెలెన్స్కీకి మధ్య జరిగిన ఘర్షణతో యూఎస్ ఐరోపా దేశాల సంబంధాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ చర్చపై ఐరోపా సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల అధినేతలు సామాజిక మాధ్యమాల్లో స్పందించారు. కీవ్ ఒంటరి కాదంటూ జెలెన్స్కీకి అండగా నిలిచారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సహా పలువురు దేశాధినేతలు అమెరికా తీరును తప్పుబడుతూ పోస్టులు చేశారు.

# ప్రపంచమంతా మన ఉత్పత్తులు

భారత ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తమవుతూ అంతటా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు .-ఆవిష్కరణలకు వేదికగా భారత్ -ఎన్ఎక్స్ టీ సదస్సులో ప్రధాని మోదీ

ఎన్ఎక్స్ టీ సదస్సులో శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేత ద్రమోదీ

దిల్లీ: భారత ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తమవుతూ అంతటా తమ ఉనికిని చాటుకుంటున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. 'స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం' అన్న తన ప్రచారం ఫలితమిస్తోందన్నారు. దిల్లీలో శనివారం జరిగిన ఎన్ఎక్స్ సదస్సులో 'న్యూస్ ఎక్స్ వరల్డ్' ఛానల్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ.. పలు ఆవిష్కరణలకు మనదేశం వేదిక అవుతోందని, చౌకైన పరిష్కారాలను కనుగొంటూ వాటిని ప్రపంచానికి అందిస్తోందన్నారు. "ప్రపంచ దేశాలు కొన్ని దశాబ్దాలుగా భారతన్ను ఓ ఉపశాఖగా చూశాయి. ప్రస్తుతం ఆ విధానం పూర్తిగా మారిపోయింది. మనం ఇకపై శ్రామిక శక్తిగా కాకుండా ప్రపంచ శక్తిగా మారుతున్నాం. సెమీకండక్టర్లు, విమాన వాహక నౌకలను తయారు చేస్తున్నాం. దేశంలో లభించే సూపరుడైన మఖానా, మిల్లెట్లు, ఆయుష్ ఉత్పత్తులు, మనం పాటించే యోగా, ధ్యానం వంటి వాటిని విదేశీయులు ఆచరిస్తున్నారు. స్థానిక ఉత్పత్తులకు ప్రచారం కల్పించాలనే తన ప్రయత్నాన్ని, దేశం సాధించిన విజయాలను కొత్త ఛానల్.. విదేశాలకు తెలియజేస్తుందని ఆశిస్తున్నా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# నెలవంక దర్శనం.. రంజాన్ మాసం ప్రారంభం

హైదరాబాద్లో ముస్లిం సోదరులు శనివారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసం ఆరంభ సంబరాలు చేసుకున్నారు.
ఆదిలాబాద్ ఫిరోస్ మసీదు వద్ద కనిపించిన నెలవంక

చార్మినార్, : హైదరాబాద్లో ముస్లిం సోదరులు శనివారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసం ఆరంభ సంబరాలు చేసుకున్నారు. మక్కా మసీదుతోపాటు లాడ్బజార్ సమీప మహబూబ్ చౌక్ (ముర్గీచౌక్) మసీదులను శోభాయమానంగా అలంకరించారు. శనివారం రాత్రి 7.30 గంటలకు ఆకాశంలో నెలవంక కనిపించడంతో మక్కామసీదు నుంచి రంజాన్ మాసం సైరన్ మోతలు వినిపించాయి. రాత్రి 9.30 గంటలకు తరావీ నమాజ్ను ఆ మసీదు కతీబ్ మౌలానా హాఫీజ్ రిజ్వాన్ కురేషి నిర్వహించారు. ఆదివారం నుంచి రంజాన్ ఉపవాసదీక్షలు ప్రారంభమవుతాయి. సీఎం శుభాకాంక్షలు హైదరాబాద్: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లింలకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ సమస్త మానవాళికి అందిస్తుందన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. కసీఆర్ రంజాన్ మాస శుభాకాంక్షలు రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు మాజీ సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. లౌకికవాద స్ఫూర్తితో గంగాజమున వారసత్వాన్ని కొనసాగిద్దామని శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కష్టపడిన జన సైనికులకు గుర్తింపు

## కష్టపడిన జన సైనికులకు గుర్తింపు
## అందుకు ఆవిర్భావ సభే వేదిక
## పిఠాపురంలో ఈ నెల 14న పండగలా నిర్వహణ

సన్నాహక సమావేశంలో నాదెండ్ల మనోహం ఆవిర్భావ సభ పోస్టర్ను ఆవిష్కరిస్తున్న మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ప్రజాపద్దుల సంఘం చైర్మన్ రామాంజనేయులు, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, జనసేన నాయకులు కాకినాడ,, కాకినాడ నగరం: కష్టపడి జెండా మోసి.. జనసేన, పవన్కల్యాణ్ విజయానికి కృషిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడానికి పిఠాపురంలో ఈ నెల 14న నిర్వహించే పండగే... ఆవిర్భావసభ అని పార్టీ పీఏసీ చైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సభ నిర్వహణ కమిటీలతో కాకినాడలోని కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. 254 మందితో వేసిన 14 కమిటీలు... అందరినీ సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ నెల 8న కాకినాడలో కంట్రోల్రూం పెట్టి, ఏర్పాట్లను పర్యవేక్షిస్తామన్నారు. ప్రజలకోసం పోరాటం ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన వ్యక్తి దుర్మార్గ పాలనతో రాష్ట్రానికి నష్టం కలిగించారని మాజీ సీఎం జగన్ ను ఉద్దేశించి నాదెండ్ల విమర్శించారు. ఆనాడు ప్రశ్నిస్తే కేసులతో భయపెట్టారని.. అలాంటి పరిస్థితుల్లో జనసేన ప్రజల కోసం పోరాడిందన్నారు. మరో పదిహేనేళ్లు కూటమే అధికారంలో ఉండాలని అసెంబ్లీ సాక్షిగా పవన్కల్యాణ్ చెప్పిన విషయాన్ని నాదెండ్ల గుర్తుచేశారు. 'మనం సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. అంతా కలిసి సమన్వయం చేసుకుందాం. ఎవరు పెద్ద.. ఎవరు చిన్న అనేది అంశమే కాదు' అని మనోహర్ వ్యాఖ్యానించారు. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో జనసేన కీలకశక్తిగా నిలుస్తుందన్నారు. ఆ భావజాలం పోలేదు: బుద్ధప్రసాద్ రాష్ట్రంలో దుష్ట పరిపాలన అంతమైనా, ఆ భావజాలం పోలేదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గత ప్రభుత్వ భావజాలంలో ఇంకా కొట్టుమిట్టాడుతున్న అధికారులు ఉన్నారని చెప్పారు. వ్యవస్థలకు విలువను తెచ్చి.. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన కొనసాగాలన్నదే జనసేన తపన అని చెప్పారు. పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజాపద్దుల సంఘం చైర్మన్ రామాంజనేయులు, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణ, కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, అరవ శ్రీధర్, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, తెలంగాణ జనసేన ఇన్ఛార్జి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆవిర్భావ సభ జరిగే పిఠాపురం మండలంలోని చిత్రాడ వద్ద వేదిక నిర్మాణ పనులకు నేతలతో కలిసి నాదెండ్ల మనోహర్ భూమిపూజ చేశారు.

# కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్

కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు పీసీసీ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ప్రకటించారు.

హైదరాబాద్: కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు పీసీసీ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆయన శనివారం పార్టీ తరఫున ఉత్తర్వులు జారీ చేశారు. 'పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఎందుకు చర్యలు తీసుకోరాదో చెప్పాలని గత నెల 5న మీకు షోకాజ్ నోటీసు ఇచ్చాం. ఇంతవరకు మీ నుంచి ఎలాంటి సమాధానం రాకపోగా ఇంకా మీరు కాంగ్రెస్ వ్యతిరేక కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మిమ్మల్ని కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని కమిటీ నిర్ణయించింది' అని తీన్మార్ మల్లన్నను ఉద్దేశిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల్లో అయన పేర్కొన్నారు. పార్టీ నియమాలను అతిక్రమిస్తే ఊరుకునేది లేదని, మల్లన్నను ఎన్నోసార్లు హెచ్చరించినా మారలేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ తెలిపారు. బీసీ కులగణన ప్రతులను మల్లన్న చించివేయడంపై ఏఐసీసీ సీరియస్ అయిందని, కులగణనపై మల్లన్న చేసిన వాఖ్యలు తప్పు అని ఆయన పేర్కొన్నారు.

# ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం

- ఎవరినీ ఉపేక్షించవద్దు
- హైదరాబాద్కు మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు
- ఏర్పాటు చేయండి
- సీఎం రేవంత్రెడ్డి ఆదేశం

హైదరాబాద్: సరైన ధరలకు ఇసుకను సరఫరా చేస్తే.. వినియోగదారులు అక్రమ రవాణాపై అధారపడరని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ) అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇసుకతో పాటు ఖనిజాల అక్రమ తవ్వకాలు, సరఫరాపై ఉక్కుపాదం మోపాలని మైనింగ్ శాఖకు స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) లో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఇసుక రీచ్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు సరఫరాపై పలు సూచనలు చేశారు. "నీటిపారుదల, ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్తో పాటు ఇతర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ ద్వారానే ఇసుక సరఫరా చేసే విధంగా చూడాలి. పెద్ద నిర్మాణ సంస్థలకు కూడా ఈ సంస్థ నుంచే ఇసుకను అందించాలి. గనులశాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపై విధానపరమైన నిర్ణయాలు తీసుకుని సమస్యను పరిష్కరించాలి. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్ వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి" అని సీఎం ఆదేశించారు. గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. టీజీఎండీసీ చైర్మన్ అనిల్ కుమార్, ఎండీ సుశీల్ కుమార్, సీఎం సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి. సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ శశాంక, ముఖ్య కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ ఆవేదనను వినండి: జెలెన్ స్కీ

ఇంటర్నెట్ డెస్క్: అమెరికా, ఉక్రెయిన్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, జెలెన్స్కీ (%గవశ్రీవఅంఎఎ%)ల మధ్య మీడియా ఎదుటే వాగ్వాదం నెలకొనడంతో అగ్రరాజ్యంతో ఖనిజాల తవ్వకం ఒప్పందం చేసుకోకుండానే జెలెన్ స్కీ వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో ఆయన తన దేశ ప్రజలను ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. అందులో ఉక్రెయిన్ ఆవేదనను వినాలని ప్రపంచ దేశాలను కోరారు. తమ గళాన్ని వినడం, మర్చిపోవద్దని అన్నారు. ఉక్రెయిన్ లోని ప్రజలు తాము ఒంటరి కాదని గుర్తించుకోవడం ముఖ్యమన్నారు. తమ ఆలోచనలు, ఆసక్తులను ప్రతిదేశం గుర్తిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ఓవల్ ఆఫీస్లో ట్రంప్నకు జెలెన్స్కీకి మధ్య జరిగిన ఘర్షణతో యూఎస్ ఐరోపా దేశాల సంబంధాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ చర్చపై ఐరోపా సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల అధినేతలు సామాజిక మాధ్యమాల్లో స్పందించారు. కీవ్ ఒంటరి కాదంటూ జెలెన్స్కీకి అండగా నిలిచారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సహా పలువురు దేశాధినేతలు అమెరికా తీరును తప్పుబడుతూ పోస్టులు చేశారు. వారు తమకు అందిస్తున్న సంఘీభావాని ఉక్రెయిన్ అధ్యక్షుడు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ణశీఖశ్రీఎ ్ఱతీబఎజూ%), ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్క (%ఎశీశ్రీశీఎఎఎత్మీ వశ్రీవఅంఎఎ%) మధ్య మీడియా ఎదుటే మాటల యుద్ధం చోటు చేసుకుంది. 'మాతో ఒప్పందం కుదుర్చుకుంటే సరే.. లేదంటే మీ దారి మీరు చూసుకోండి' అని ట్రంప్ జెలెన్స్కీకి తెగేసి చెప్పారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు ట్రంప్ ను ఒత్తిడి చేశారు. దీంతో అమెరికా అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలోనే వారి మధ్య వాగ్వాదం నెలకొనడంతో జెలెన్ స్కీ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు.

# పోసానీ.. ఏమిటీ పని?

- ఛాతీలో నొప్పంటూ హడావుడి
- ఆకేపాటి కలిశాక డ్రామా
- అనారోగ్యం లేదని తేల్చిన వైద్యులు

కడప రిమ్స్ ఆసుపత్రి నుంచి పోసాని కృష్ణమురళిని రాజంపేట సబ్ జైలుకు తరలిస్తున్న పోలీసులు

కడప: సినీనటుడు, వైకాపా నేత పోసాని కృష్ణమురళి.. జైళ్ల అధికారులు, పోలీసులను ముప్పుతిప్పలు పెట్టారు. అనారోగ్యంగా ఉందంటూ వారిని కంగారుపెట్టగా వైద్యపరీక్షల్లో నాటకమని తేలిపోయింది. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని తనకు శనివారం ఉదయం నుంచి ఛాతీలో నొప్పిగా ఉందంటూ జైలు సిబ్బందికి చెప్పారు. దీంతో వారు హుటాహుటిన రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యపరీక్షల కోసం కడప రిమ్స్కు తరలించారు. రిమ్స్లోనూ వివిధ పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఆయనకు ఎలాంటి అనారోగ్యమూ లేదని తేల్చారు. ఉదయం ములాఖత్లో పోసానిని రాజంపేట వైకాపా ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్రెడ్డి పరామర్శించారు. ఆయన బయటకొచ్చిన కాసేపటికే పోసాని ఛాతీనొప్పి ప్రహసనం మొదలైంది. ఛాతీ నొప్పి పేరుతో పోసాని డ్రామాలాడారని రైల్వేకోడూరు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. 'పోసాని అడిగిన అన్ని వైద్య పరీక్షలూ చేయించాం. ఎలాంటి అనారోగ్యమూ లేదని తేలింది. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయనను తిరిగి రాజంపేట సబ్ జైలుకు 'తరలిస్తున్నాం' అని తెలిపారు.

# సునాక్ దంపతుల గణిత బోధనా ట్రస్టు



బ్రిటన్లో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటన

లండన్: బ్రిటన్లో బాలలు, యువజనుల్లో గణిత నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఒక బోధనా ట్రస్టును స్థాపించదలచినట్లు మాజీ ప్రధానమంత్రి రిషి సునాక్, ఆయన భార్య అక్షతా మూర్తి శనివారం లండన్లో ప్రకటించారు. సునాక్ నియోజకవర్గమైన రిచ్ మండ్-నార్త్ ఎలర్టన్ పేరుతోనే ప్రారంభిస్తున్న ఈ ట్రస్టు ఈ సంవత్సరమే కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. నిరుడు ప్రధానమంత్రి పదవి నుంచి వైదొలగిన సునాక్ ఇప్పటికీ కన్సర్వేటివ్ పార్టీలోనే ఉన్నారు. జీవితంలో పైకి ఎదగడానికి గణిత పరిజ్ఞానం ఎంతో తోడ్పడుతుందని, ప్రస్తుతం చాలామంది గణితంపై పట్టు సాధించలేకపోతున్నారని సునాక్ అన్నారు. ఈ వారం మొదట్లో సునాక్ బ్రిటిష్ ప్రోస్టేట్ క్యాన్సర్ రిసెర్చ్ ప్రాజెక్ట్ రాయబారి పాత్రనూ స్వీకరించారు.

# మంచుమేటల్లో ఇంకా నలుగురు

- మంచుమేటల్లో ఇంకా నలుగురు
- ఉత్తరాఖండ్లో 50 మందిని రక్షించిన ఆర్మీ
- వీరిలో నలుగురి మృతి
- క్షతగాత్రులను తరలిస్తున్న ఆర్మీ సిబ్బంది

దేహ్రాదూన్: ఉత్తరాఖండ్లో లోని చమోలీ జిల్లా మనా గ్రామం వద్ద మంచు చరియల కింద చిక్కుకున్న వారిలో మొత్తం 50 మందిని సైనిక సిబ్బంది కాపాడగలిగారు. వీరిలో తీవ్రంగా గాయపడిన నలుగురు శనివారం మృతి చెందారు. మంచు మేటల కింద ఇంకా అయిదుగురు కార్మికులు చిక్కుకొని ఉన్నారని భావిస్తుండగా వారిలో ఒకరు క్షేమంగా ఇంటికి చేరినట్టు తెలిసింది. మిగిలిన నలుగురిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బద్రీనాథ్ క్షేత్రం, మనా మధ్య జాతీయ రహదారిపై మంచు మేటలను తొలగించే పనులను బీఆర్వో నిర్వహిస్తోంది. ఈ పనుల కోసం వచ్చిన 55 మంది కార్మికులున్న శిబిరం పై శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడ్డాయి. ప్రతికూల పరిస్థితుల్లోనూ తొలిరోజు 33 మందిని రక్షించగలిగారు. శనివారం ఉదయం వాతావరణం అనుకూలించడంతో మరో 17 మందిని సైన్యం కాపాడింది. సుమారు ఏడు అడుగుల లోతు మంచులో కూరుకుపోయిన మరో నలుగురిని బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు సైనిక అధికార ప్రతినిధి వెల్లడించారు. సహాయక పనుల కోసం ఆర్మీ, ఐఏఎఫ్కు చెందిన ఆరు హెలికాప్టర్లను వినియోగించారు. బీఆర్వో శిబిరంలో మొత్తం 8 కంటెయినర్లు ఉండగా అయిదింటి జాడ తెలిసింది. మరో మూడు కంటెయినర్ల ఆచూకీ తెలియలేదని లెఫ్టినెంట్ జనరల్ సేనుప్తా వెల్లడించారు. కాపాడిన వారిలోని 50 మంది ఈ అయిదు కంటెయినర్లలో ఉన్న వారేనని తెలిపారు. క్షతగాత్రులను హెలికాప్టర్లలో జోషిమఠ్లోని సివిల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు...

## బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 1( నంది పత్రిక)రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూలౌకికవాద స్ఫూర్తిని, గంగా-జమునా వారసత్వాన్ని కొనసాగిద్దాం దేవుని దయతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలి -కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారుపవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదరులకు బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు వ్యక్తిగత సాధనకు, జీవిత పరమార్థాన్ని గ్రహించేందుకు, క్రమశిక్షణ పెంపొందించేందుకు సహాయపడతాయని అన్నారు. తెలంగాణ(ములుగు) జనజీవితం గంగా-జమునా తెహజీబ్ కు అద్దంపట్టేలా ఉంది అని ఆయన అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో మనం దేశానికి ఆదర్శంగా నిలిచామని, ఆ విలువలను కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నెల రోజుల పాటు కొనసాగే పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల ఆకాంక్షలు దేవుని దీవెనలతో సాకారం కావాలని కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రార్థించారు...

# భారతదేశంలో ఏడు అతిపెద్ద దేవాలయాలు, వాటి విశిష్టత

మంత్రాలయం మార్చి 1వతేది(న పల్లెవెలుగు ప్రతినిధి) శ్రీరంగనాథస్వామి ఆలయం నుండి పద్మనాభస్వామి ఆలయం వరకు భారత దేశంలోని ఏడు అతిపెద్ద, అత్యంత ప్రసిద్ధ ఆలయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.గొప్ప సంస్కృతి, సంప్రదాయాల వైవిధ్యం కలిగిన భారతదేశం.. అనేక అదుతేమైన, నిర్మాణ సౌందర్యం కలిగిన ఆలయాలకు నిలయం. ఈ పవిత్ర స్థలాలు ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాదు, భారత చరిత్ర, భక్తికి ప్రతీకలు కూడా. దేశంలోని ఏడు అతిపెద్ద, ప్రసిద్ధ ఆలయాలు, వాటి గొప్పతనం, ప్రాముఖ్యత, అక్కడికి చేరుకునే మార్గాల గురించిన వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**1.శ్రీరంగనాథస్వామి ఆలయం** తమిళనాడులోని శ్రీరంగంలో ఉన్న శ్రీరంగనాథస్వామి ఆలయం భారతదేశంలోని అతిపెద్ద ఆలయాల్లో ఒకటి, దాదాపు 156 ఎకరాల విస్తీర?ంలో ఉంది. ఈ ఆలయంలో శ్రీరంగనాథుడు కొలువై ఉన్నాడు. 21 గోపురాలు, అదుతేమైన శిల్పాలు, విశాలమైన ప్రాంగణాలతో ఇది ఒక నిర్మాణ అదుతేం. వెయ్యి స్తంభాల మండపం, గొప్ప కళాత్మకతకు ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది. ఆ ఆలయం ఉన్న ప్రదేశం: శ్రీరంగం, తమిళనాడు.

ఈఆలయానికి దగ్గరలోని ప్రధాన నగరం తిరుచిరాపల్లి, దాదాపు 10 కి.మీ దూరంలో ఉంది. తిరుచికి రైల్వే స్టేషన్, విమానాశ్రయం (తిరుచి అంతర్జాతీయ విమానాశ్రయం) ఉన్నాయి. అక్కడి నుండి, టాక్సీ లేదా స్థానిక రవాణా ద్వారా ఆలయానికి చేరుకోవచ్చు.

2.అక్షరధామ్ ఆలయం, ఢిల్లీ ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయం భారతదేశపు ప్రాచీన కళ, సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలుస్తుంది. 100 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఈ ఆలయ సముదాయంలో ప్రధాన ఆకర్షణ గులాబీ ఇసుకరాయి, తెల్లని పాలరాయితో నిర్మించిన స్వామినారాయణ అక్షరధామ్ మందిరం. ఈ ఆలయంలో విశాలమైన ఉద్యానవనాలు, యోగి హృదయ కమల్ (కమల ఉద్యానవనం), భారతీయ సంస్కృతి ప్రదర్శన, యజ్ఞ మండపం కూడా ఉన్నాయి. ఈఆలయం ఉన్న ప్రదేశం: న్యూఢిల్లీ, భారతదేశం. అక్షరధామ్ ఆలయం రోడ్డు, మెట్రో ద్వారా బాగా అనుసంధానించబడి ఉంది. దగ్గరలోని మెట్రో స్టేషన్ అక్షరధామ్ (బ్లూ లైన్‌లో). ఈ ఆలయం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ నుండి దాదాపు 5 కి.మీ దూరంలో ఉంది, టాక్సీ లేదా ఆటో ద్వారా సులభంగా చేరుకోవచ్చు. 3ద్వారకాధీష్ ఆలయం, ద్వారక గుజరాత్‌లోని ద్వారకా నగరంలో ఉన్న ద్వారకాధీష్ ఆలయంలో శ్రీకృష?డు కొలువై ఉన్నాడు. చార్ ధామ్ యాత్రా స్థలాలలో ఒకటైన ఇది భారతదేశంలోని అతి పవిత్ర ఆలయాల్లో ఒకటి. ఐదు అంతస్తుల ఈ ఆలయం 72 స్తంభాలతో అలంకరించబడి ఉంది. దీని ప్రధాన గోపురం 43 మీటర్ల ఎత్తులో ఉంది. అదుతేమైన శిల్పాలతో అలంకరించబడి ఉంది. ఈ ఆలయం సుందరమైన తీర ప్రాంతంలో ఉంది. ఇది చాలా ఆకర్షణీయమైన దృశ్యాన్ని అందిస్తుంది.ఆలయం ఉన్న ప్రాంతం ద్వారక, గుజరాత్. ఈఆలయానికి దగ్గరలోని రైల్వే స్టేషన్ ద్వారక రైల్వే స్టేషన్, దగ్గరలోని విమానాశ్రయం జామ్‌నగర్ విమానాశ్రయం (సుమారు 137 కి.మీ దూరంలో). టాక్సీ లేదా బస్సు ద్వారా ఆలయానికి చేరుకోవచ్చు. 4.మీనాక్షి అమ్మవారిఆలయం, మదురై శ్రీమీనాక్షి అమ్మవారి ఆలయం దక్షిణ భారత దేశంలోని అత్యంత ప్రసిద్ధ యాత్రా స్థలాలలో ఒకటి. పార్వతి అవతారమైన మీనాక్షి దేవి, శివుని అవతారమైన సుందరేశ్వరుడు ఈ ఆలయంలో కొలువై ఉన్నారు. ఈ ఆలయం ద్రావిడ శైలిలో నిర్మించబడింది. దీనికి 14 గోపురాలు ఉన్నాయి, వాటిలో అత్యంత ముఖ్యమైనది 52 మీటర్ల ఎత్తులో ఉంది. వివరణాత్మక శిల్పాలు, పెద్ద మందిరాలు, ఆలయ చారిత్రక ప్రాముఖ్యత దీనిని తప్పనిసరిగాసందర్శించాల్సిన ఆధ్యాత్మిక, నిర్మాణ స్థలంగా మారుస్తాయి. ఈఆలయం ఉన్న ప్రదేశం: మదురై, తమిళనాడు. ఈఆలయానికి దగ్గరలో మదురైకి సొంత విమానాశ్రయం (మదురై అంతర్జాతీయ విమానాశ్రయం), రైల్వే స్టేషన్ ఉన్నాయి. విమానా శ్రయం లేదా స్టేషన్ నుండి, టాక్సీ లేదా స్థానిక రవాణా ద్వారా ఆలయానికి చేరుకోవచ్చు. 5.సోమనాథ్ ఆలయం, గుజరాత్ గుజరాత్‌లోని వెరావల్ సమీపంలోని ప్రభాస్ పటన్‌లో ఉన్న సోమనాథ్ ఆలయంలో శివుడు కొలువై ఉన్నాడు. ఇది ఒక ప్రాచీన ఆలయం. ఇది భారతదేశంలోని పన్నెండు పవిత్ర జ్యోతిర్లింగాలలో ఒకటి. ఆలయం ప్రస్తుత నిర్మాణం చాళుక్య శైలిలో ఉంది, అరేబియా సముద్రం వైపు చూస్తుంది. దీని జీవితకాలంలో చాలాసార్లు పునర్నిర్మించ బడింది, ఇందులో అదుతేమైన ఎత్తులో విస్తృతమైన శిల్పాలు ఉన్నాయి. ఆక్రమణదారుల దోపిడీ, విధ్వంసానికి గురైనందున చారిత్రక ప్రాముఖ్యత కలిగి ఉంది.

ఆలయం ఉన్న ప్రదేశం: ప్రభాస్ పటన్, వెరావల్ సమీపంలో, గుజరాత్. ఈ ఆలయానికి దగ్గరలోని రైల్వే స్టేషన్ వెరావల్, ఆలయం నుండి దాదాపు 6 కి.మీ దూరంలో ఉంది. దగ్గరలోని విమానాశ్రయం దయ్యూలో ఉంది (సుమారు 90 కి.మీ దూరంలో). అక్కడి నుండి, టాక్సీ లేదా బస్సు ద్వారా ఆలయానికి చేరుకోవచ్చు.

**6.కాశీవిశ్వనాథ్ ఆలయం, వారణాసి** హిందువులకు కాశీ విశ్వనాథ్ ఆలయం అతి పవిత్రమైనది. పరమ శివుడు కొలువై ఉన్నాడు. ఈ ఆలయం గంగా నది ఒడ్డున ఉంది, బంగారు శిఖరం, గోపురం అదుతేంగా ఉంటాయి. ఆలయ భవనం ఇరుకైన వీధుల మధ్య ఉంది. పవిత్ర గంగా నది పక్కనే ఉన్న ఆధ్యాత్మిక కేంద్రంగా, దీనిని తప్పనిసరిగా చూడాలి. ఈ ఆలయం ఉన్న ప్రదేశం: వారణాసి, ఉత్తరప్రదేశ్. ఈ ఆలయానికి వారణాసి రైలు, రోడ్డు, వైమానిక మార్గాలు ఉన్నాయి. దగ్గరలోని రైల్వే స్టేషన్ వారణాసి జంక్షన్, దగ్గరలోని విమానాశ్రయం లాల్ బహదూర్ శాస్త్రిఅంతర్జాతీయ విమానాశ్రయం. రెండు ప్రదేశాల నుండీ ఆలయం కొద్ది దూరంలో ఉంది, టాక్సీ లేదా ఆటో ద్వారా చేరుకోవచ్చు.

**7. పద్మనాభస్వామి ఆలయం, తిరువనంతపురం** కేరళలోని తిరువనంతపురంలో ఉన్న పద్మనాభస్వామి ఆలయంలో శ్రీ మహా విషు?వు కొలువై ఉన్నారు. ఈ ప్రాచీన ఆలయం ప్రపంచంలోని అత్యంత ధనిక ఆలయాల్లో ఒకటి, దాని సంపదకు మాత్రమే కాకుండా దాని దాచిన సంపదకు కూడా ప్రసిద్ధి చెందింది. 100 అడుగుల ఎత్తైన గోపురం, గొప్ప గరగుడి, అదుతేమైన చిత్రలేఖనాలు, శిల్పాలతో అలంకరించబడి ఉంది. ఈ ఆలయం కేరళ నిర్మాణ శైలి, ట్రావెన్కోర్ రాజ కుటుంబంతో ఉన్న సంబంధం కలిగి ఉంది.

**ఆలయం ఉన్న ప్రదేశం: తిరువనంతపురం, కేరళ.** ఈ ఆలయం ఉన్న తిరువనంతపురానికి సొంత అంతర్జాతీయ విమానాశ్రయం (త్రివేండ్రం అంతర్జాతీయ విమానాశ్రయం) ఉంది. నగరానికి రైలు మార్గాలు కూడా ఉన్నాయి. ఆలయం రైల్వే స్టేషన్ నుండి దాదాపు 3 కి.మీ దూరంలో ఉంది, టాక్సీలు లేదా ఆటోల ద్వారా సులభంగా చేరుకోవచ్చు.

# శ్రీమఠంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్



మంత్రాలయం మార్చి 1వతేదీన శనివారం ఉదయం నారాలోకేష్ హెలికాప్టర్ లో మంత్రాలయం శ్రీమఠం హెలిపాడ్ చేరుకున్నారు. కర్నూల్ జిల్లా కలెక్టరు రంజిత్ భాష, శ్రీమఠం అధికారులు లోకేష్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 11.30 గంటలకు కారులో శ్రీమఠానికి బయలుదేరిన లోకేష్ స్థానిక రాఘవేంద్ర సర్కిల్లో కారును ఏపీఎమ్మార్పీఎస్ నాయకులు అడ్డగించారు. అయినా పోలీసుల సూచనల మేరకు ఏపీఎమ్మార్పీఎస్ నాయకులు తప్పుకోగా నారా లోకేష్ కాన్వాయ్ శ్రీమఠానికి చేరుకుంది. అక్కడ శ్రీమఠం అధికారులు నారాలోకేష్ కు స్వాగతం పలికారు. శ్రీమఠం లోపలి ప్రాంగణంలో పీఠాధిపతులు లోకేష్ ను ఆహ్వానించారు. అనంతరం నారాలోకేష్ శ్రీరాఘవేంద్ర స్వామి సజీవ బృందావనం దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆ తర్వాత పీఠాధిపతులు నారాలోకేష్ ను ఘనంగా సత్కరించి ఫలమంత్రాక్షితలు స్వామి పరిమళ ప్రసాదం ఇచ్చి జా?పికను అందజేసి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి,



మంత్రాలయం నియోజకవర్గం టీడీపి ఇంచార్జి మాధవరం రాఘవేంద్రరెడ్డి, టిడీపీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచి భార్య అంటే?

మంత్రాలయం మార్చి1న పల్లెవెలుగు ప్రతినిధి) 1ఆమె బుద్ధిమంతురాలు: ఆమె మాటలలో జ్ఞానం ఉట్టిపడుతుంది. ఆమె సీరియస్‌గా,ఆలోచనాత్మకంగా మాట్లాడ గలిగే శక్తితో ఉంటుంది. 2.ఆమె భావోద్వేగాలపై ఆధిపత్యం కలిగి ఉంటుంది: ఆమె బాధపడినా, మానసికంగా ఒత్తిడిలో ఉన్నా తన భావోద్వేగాలను నియంత్రించుకుంటుంది. ప్రశాంతంగా, సమయ స్ఫూర్తితో వ్యవహరిస్తుంది.

**3.ఆమె సంప ద్ధి ప్రదాత:** ఆమె వందను వెయ్యిగా, వెయ్యిని లక్షగా మార్చగలగే శక్తి కలిగి ఉంటుంది. కష్టమైన పనులన్నీ ఇతరులపై నెట్టివేయకుండా కష్టపడి ముందుకు సాగుతుంది. 4.ఆమె ప్రేమను స్వీకరిస్తుంది, ఇస్తుంది: ఆమెకు గౌరవం ఉంటుంది, కానీ ప్రేమతో సేవ చేస్తే, ఆ ప్రేమను అభినందిస్తూ స్వీకరిస్తుంది. సేవ చేయడానికి కూడా సిద్ధంగా ఉంటుంది. 5.ఆమెకు మంచి ఆహారం ఇష్టం:ఉత్తమమైన వంటకాలు చేయడానికి ప్రయత్నిస్తుంది. అంతే కాదు, తన వంటతో కుటుంబ సభ్యుల మనసును కూడా తృప్తిపరుస్తుంది. 6.ఆమె సరదా మనిషి కూడా: ఆమె తెలివైనదే కాక, సరదాగా ఉంటూ జోకులు చెబుతుంది, ఆనందిస్తుంది, ఆటపాటలతో ఇంట్లో మంచి ప్రేరణ ఇస్తుంది. 7.ఆమె సహాయం కోరడం తెలుసు: ఏదైనా కష్టం వచ్చినప్పుడు సహాయం కోరడానికి వెనుకాడదు. సమస్యలను ఒంటరిగా ఎదుర్కొనడం కాదు కలుపుకొని పోవడం కూడా తెలుసు. 8.ఆమె దైవ స్వరూపిణి: ఆమెను చూస్తే దేవుని ప్రేమ, క్షమాభిక్ష, శక్తి, విలువలు కనిపిస్తాయి. ఆమె క్రమంగా ఆధ్యాత్మికంగా ఎదుగుతూనే ఉంటుంది. 9.ఆమెకు ఆత్మవిశ్వాసం ఉంది: ఆమె అంతర్ముఖమైనా, బహిర్ముఖమైనా సరే, ఆమెకు మంచి ఆత్మగౌరవం ఉంటుంది. ఎవరూ ఆమెనుదిగజార్చలేరు. 10.ఆమె తన శరీరం, మనసు, ఆత్మను పోషిస్తుంది: ఉత్తేజకరమైన పుస్తకాలు చదవడం, ప్రార్థనలు చేయడం, సరైన ఆహారం తినడం, వ్యాయామం చేయడం వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తుంది. 11.ఆమె సంబంధాలను గౌరవిస్తుంది: మంచి స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులతో బలమైన సంబంధాలు కొనసాగించడానికి ప్రయత్నిస్తుంది. 12.ఆమె తనశరీరాన్ని బంగారంగా బాగాచూసుకుంటుంది: ఏదుస్తులు, ఫ్యాషన్, జుట్టు శైలి తన శరీరానికి, రంగుకు సరిపోతాయో బాగా తెలుసుకొని శరీరాన్ని అందంగా తీర్చిదిద్దుకుంటుంది. 13.ఆమె విశ్వాసపాత్రంగా, రతిశక్తితో జీవిస్తుంది: ఆమె భర్తపై ప్రేమతో ఉండి, అప్పుడప్పుడు మొదటి అడుగు వేయడం, అతనిని ఆకర్షించడం వంటి శృంగార భావనలను కూడా అర్థం చేసుకుంటుంది.నిత్యం భర్తకోసం ఎదురు చూస్తుంది. ఎన్నో ఆశలతో, ఆలోచనలను భర్తతో కలిసి పంచుకోవాలి అనుకుంటుంది.భర్త సమయం ఇవ్వకపోయినా అర్థం చేసుకుంటూ ఒదిగిపోతుంది మౌనంగా%గుక్క పట్టిన గుండెను భర్త పలకరింపుతో పులకరించిపోతుంది.



## చంద్రుడు మఖ నక్షత్రంలో ఉండే మాసం మాఘమాసం.
## ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే మాసం మాఘమాసం.

మంత్రాలయం మార్చి01( పల్లెవెలుగు ప్రతినిధి) విషు?మూర్తికి ప్రీతికరమైనది.మాఘ స్నానాలు, పవిత్రస్నానాలు. పాపరాహిత్యం కోసం నదీస్నానాలు చేయడం మాఘమాసం సంప్రదాయం. మాఘస్నానాలు సకల కలుషాలను హరిస్తాయని భారతీయుల విశ్వాసం.



మాఘమాసంలో నదీస్నానం చేసి, శ్రీమన్నారాయణుని పూజించి, శక్తికొలది దానం చేస్తే కోటి క్రతువులు చేసినంత ఫలితం కలుగుతుంది. మాఘమాసంలో వచ్చే ప్రతి రోజును ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు.శివకేశవుల ఆరాధనకు, నదీ, సముద్ర స్నానాలకు విశేషమైనది. మాఘమాసం గురించి మరిన్ని వివరాలు: మాఘమాసం తెలుగు సంవత్సరంలో పదకొండవ నెల.హిందూ సంప్రదాయం ప్రకారం కార్తిక మాసం తర్వాత అంతటి పవిత్రమైన మాసం మాఘమాసం.మాధవ మాసంగా పేర్కొనేదే మాఘమాసం. అంటే శ్రీమహావిషు?వుకు ప్రీతికరమైన మాసం. అందువల్లనే మాఘమాసం అత్యంత పవిత్రమైనదంటారు.

## మార్చి 9 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**-17 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో**

**-రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**

నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . ( పల్లెవెలుగు ):ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ ఆదివారం శ్రీ రామకృష? డిగ్రీ కళాశాల ఆవరణలోని శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియంలో జిల్లా స్థాయి 17 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈనెల 8వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని నంద్యాల జిల్లా చెస్ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష?:.కార్యదర్శి జి.రామసుబ్బారెడ్డి తెలిపారు.ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.



# మాఘమాసం విశిష్టతలు:



మంత్రాలయం మార్చి1 పల్లెవెలుగు మాఘమాసం, హిందూ క్యాలెండర్‌లోని పదకొండవ నెల. మాఘమాసం, ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చేది. మాఘ మాసం, విషు?మూర్తికిప్రీతి కరమైనది. మాఘమాసం, చంద్రుడు మఖ నక్షత్రంలో కూడిన మాసం. మాఘమాసం, యజ్ఞయాగాది క్రతువులకు శ్రేష'మైనది. మాఘమాసంలో వచ్చే ప్రతి రోజును పవిత్రమైనదిగా భావిస్తారు. మాఘమాసంలో స్నానాలు, గోదానం, పూజలు చేయడం పుణ్యఫలాన్ని అందిస్తుంది. మాఘపూరి?మను మహామాఘం అంటారు. ఈరోజున సముద్రస్నానం మహిమాన్విత ఫలదాయకం. మాఘమాసం, పాపాలను నశింపజేసేది అనే అర్థాన్ని పండితులు చెబుతున్నారు. మాఘమాసం గురించి మరిన్ని వివరాలు: మాఘమాసం, గ్రెగోరియన్ క్యాలెండర్‌లోని జనవరి ఫిబ్రవరికి అనుగుణంగా ఉంటుంది. మాఘమాసం, మాధవ మాసంగా పేర్కొనేది.

## జీవితమంతా కష్టపడి బాధ్యతగా నడుచుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి

మంత్రాలయం మార్చి 01(నందిదినపత్రిక ప్రతినిధి) జీవితమంతా కష్టపడుతూ బాధ్యతగా నడుచుకుంటూ మంచి పేరు ప్రతిష్టలు కీర్తి ఇవన్నీ సంపాదించడం ఎందుకు? ఈరోజు కన్నా రేపు బాగుండాలి అని మనిషి ఆశిస్తాడు. మంచి భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసు కుంటాడు, కష్టాలు పడతాడు. ఆ క్రమంలో డబ్బు, పేరు వస్తే రావొచ్చు గాక. ఉదాహరణ : ఎన్టీయార్, స్టీవ్ జాబ్స్, వగైరాలు.కొందరు ఒక సిద్ధాంతం కోసం, పదిమంది మంచి కోసం నడుం బిగిస్తారు. లక్ష్యసిద్ధి వారి గమ్యం. ఆ గమ్యంలో వారికి కీర్తి కిరీటాలు దొరికి ఉండొచ్చు గాక. ఉదాహరణ : మహాత్మా గాంధీ, వీరేశలింగం పంతులు, పుచ్చలపల్లి, వావిలాల, వంటి లక్షలమంది. పైన చెప్పుకున్న వారెవరూ కీర్తిని మూటగట్టు కోవాలనే ఆలోచనతో పని మొదలు పెట్టలేదు. చేయాలనుకున్న పని సక్రమంగా చేస్తూ వెళ్లారు. ఆదారిలో కష్టాలు పడ్డారు. నిలబడ్డారు. ఇలానే బ్రతకాలి. కొందరు ఉంటారు, కీర్తి కోసం ప్రాకులాడుతారు. ఏ రాజకీయ లబ్ది కోసమో, గుర్తింపు కోసమో తహతహ ఉంటుంది. వారికి వచ్చే కీర్తి ఎక్కువ కాలం చరిత్రలో నిలబడదు.

ఇలా బ్రతకకూడదు. ఇక మరణం, ప్రతీ ప్రాణికి తప్పనిది. జీవించినంతకాలం ఎలా బ్రతికామో మనకు తెలిస్తే చాలు, మరొకరు మనని గుర్తుపెట్టుకుంటారా పెట్టుకోరా అనేది అనవసరమైన ఆలోచన. చెట్టుగా నిలబడి ఉన్నప్పుడు నీడనివ్వాలి, ఫలాలను ఇవ్వాలి. బాధ్యత అది. బ్రతికే విధానం అది.

## ఖాదర్ పూర్ లో అట్టహాసంగా నూతన పింఛన్ల పంపిణీ..

**టీడీపీ నాయకుల చేతులమీదుగా లబ్దిదారులకి పింఛన్ పంపిణీ.**



మర్రిపాడు మార్చి 01 పల్లెవెలుగు : మర్రిపాడు మండల పరిధిలోని ఖాదర్ పూర్ పంచాయతీ లో నూతనంగా మంజూరు అవ్విన పలు రకాల పింఛన్ లను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నవరపు నారాయణ రెడ్డి,అన్నవరపు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు శనివారం నాడు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారిరువూరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నికల మైనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ఇచ్చిన మాటప్రకారం తొలిత పింఛన్ ల పెంపు తోనే మొదలెట్టింది అని అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులను వెతికి మరీ పింఛన్ పంపిణీ చేసిన ఏకైనా ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలని అందించుటలో టీడీపీ ప్రభుత్వం తరువాతే ఏ ప్రభుత్వం కి ఐనా సొంతం అని వారిరువూరు కొనియాడారు. ఈ నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమం లో డిజిటల్ అసిస్టెంట్ శ్రీకాంత్, టీడీపీ స్థానిక నాయకులు గువ్వల పెంచలరెడ్డి మరియు పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 30 ద్వారా గృహాలు క్రమబద్ధీకరణ..

**అవకాశాన్ని బిపిఎల్,ఏబీపీఎల్ కేటగిరి వారు సద్వినియోగం చేసుకోండి.**

**తహసీల్దార్ అనీల్ కుమార్ యాదవ్**

మర్రిపాడు మార్చి 01 పల్లెవెలుగు : ప్రభుత్వ, అనాధీనం భూములలో 150 నుంచి 300 చదరపు గజాలలో ఇల్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం జీవో 30 ద్వారా భూములు క్రమబద్ధీకరణ చేస్తున్నట్లు మర్రిపాడు మండల తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగినవారికి భూమి విలువలో 15% మినహాయింపు సౌకర్యం కల్పించి 50 శాతంతో రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలు అందజేస్తామని తెలిపారు. 16వ తేదీ పదో నెల 2019 కి ముందు ఇంటి వసతులు లేకుండా అనాధారికంగా ప్రభుత్వ భూములలో 150 నుంచి 300 గజాల తగాదాలు, ఆక్షేపణ లేకుండా ఇల్లు నిర్మించుకుంటే మీ దగ్గరలోని సచివాలయం, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పింకు రేషన్ కార్డు కలిగిన వారు ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకుంటే 301 నుంచి 400 చదరపు గజాల ఇల్లుకు భూమి విలువ 200% చలానా రూపంలో డబ్బులు చెల్లించి 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజుతో రిజిస్ట్రేషన చేయించి వారి పత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని బిపిఎల్ కేటగిరి ఏబీపీఎల్ కేటగిరి సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. 31వ తేదీ 12వ నెల 2025 వరకు ఉంటుందని తెలిపారు. వివరాల కోసం రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ సంప్రదించాలని తెలిపారు.



# జిల్లాలో ఫిబ్రవరి మాసంలో 2,38,798 మంది పింఛనుదార్లకు రూ.103.33 కోట్ల పెన్షన్ పంపిణీ



**మంత్రాలయం మండల కేంద్రంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

## దాసరి శేషమ్మ కు వృద్ధాప్య పెన్షన్ మొత్తాన్ని అందచేసిన జిల్లా కలెక్టర్

కర్నూలు, పల్లెవెలుగు ....ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఫిబ్రవరి మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 38 వేల 798 మంది పెన్షన్ దారులకు రూ. 103.33 కోట్లు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం మండల కేంద్రం రామచంద్రనగర్ లో నివాసం ఉన్న దాసరి శేషమ్మ (63)గారి ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ ఆమెకు వృద్ధాప్య పెన్షన్ మొత్తాన్ని అందజేశారు.ఈ సందరర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి శేషమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.. ప్రతి నెలా పింఛన్ సక్రమంగా అందుతోందా అని ఆరా తీశారు.. పెన్షన్ దారులకు వారి ఇంటికి వెళ్లి వారితో గౌరవపూర్వకంగా



ప్రవర్తించి పెన్షన్ మొత్తాన్ని అందచేయాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు..ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్డి ఎ పిడి రమణా రెడ్డి, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# నిరుద్యోగులను ఉసురుమనిపించిన రాష్ట్ర బడ్జెట్.

**కడప ఉక్కు కు నిధులు లేవు**
**- నిరుద్యోగ భృతి లేదు**
**- వాలంటీర్లకు భరోసా లేదు.**
**జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్**

ప్రొద్దుటూరు : పల్లెవెలుగు మార్చి, 1 రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జిల్లా కు తీవ్ర అన్యాయం జరిగిందని,ముఖ్యంగా యువతకు భరోసా లేదని సుపర్ సిక్స్ లో భాగమైన నిరుద్యోగ భృతి లేదని,ఎన్నికల హామీలలో వాలంటీర్లకు ఇచ్చిన హామీ లేదని జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు.బడ్జెట్ పైన శనివారం కడప జిల్లా కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందరర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రములోని నిరుద్యోగ యువత,,ముఖ్యంగా కడప జిల్లా ప్రజలు రాష్ట్ర బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు అని తీరా బడ్జెట్ చూస్తే ఆశలపై నీళ్లు చల్లినట్టు అయింది అన్నారు.ముఖ్యంగా కడప ఉక్కు కు నిధులు కేటాయించకపోవడంతో దారుణం అన్నారు.ఒకవైపు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో కడప ఉక్కు కు నిధులు ఇవ్వకుండా మరోవైపు రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా కడప ఉక్కు నిర్మాణం జరుగేది ఎన్నడు అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కు పై కపట నాటకాలు ఆడుతున్నారు అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ లో ప్రధాన భాగమైన నిరుద్యోగ భృతి రాష్ట్రంలోని చదువుకున్న నిరుద్యోగులకు ప్రతినెల 3000 రూపాయలు ఇస్తామని చెప్పి ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రభుత్వం గడిచిన ఎన్ని నెలలైనా గాని ఆ హామీ నెరవేరే కార్యరూపణ దాల్చలేదు అన్నారు. కనీసం బడ్జెట్ సమావేశాలో అయినా నిరుద్యోగ భృతికి నిధులు కేటాయిస్తారు అనుకుంటే వారికి పంగనామాలు పెట్టారన్నారు. అంతేకాకుండా ఎన్నికల హామీలలో రాష్ట్రంలోని వాలంటీర్లను 10 వేల రూపాయలు జీతం పెంచి వాళ్ల ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి హామీ ఇచ్చి తీరా గడిచిన ఇన్ని నెలలైనా వాలంటీర్లని గాలిలో పెట్టారు అన్నారు.వీపైన కూడా స్పష్టత ఇవ్వలేదని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఒకవైపు ముఖ్యమంత్రి గారు చెబుతూనే మరోవైపు నైపుణ్యాభివృద్ధి వాటికి నిధులు కేటాయించలేదన్నారు. కాళీ పోస్టుల భర్తీ ఊసే లేదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో యువజన హామీ అయిన కడప ఉక్కు నిధులు కేటాయించాలని ఇక్కడి ప్రాంత నిరుద్యోగ నిర్మూలనకు చెరువులు చేపట్టాలని అంతేకాకుండా నిరుద్యోగ భృతి నిరుద్యోగి 3000 రూపాయలు ప్రభుత్వ హామీని నిలబెటుకోవాలని వాలంటీర్లకు ఇచ్చిన హామీని అమలు పరచాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో నగర అధ్యక్ష కార్యదర్శులు నరసింహ విజయ్ పాల్గొన్నారు.




# విద్యార్థిని శ్రీలేఖ ను పరామర్శించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

## మెరుగైన వైద్య సేవలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



కర్నూలు, : పల్లెవెలుగు ......సి.బెళగల్ మండలం, పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీలేఖ మీద చెట్టు విరిగి పడడంతో గాయాలై ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో అడ్మిట్ చేసిన నేపథ్యంలో శనివారం ఉదయం 6 గంటలకు ఆస్పత్రికి వెళ్లి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థినిని పరామర్శించారు.పోలకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సందరర్భంగా పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఈ సందరర్భంగా స్కూలు ఆవరణంలో మీటింగ్ జరుగుతుండగా హఠాత్తుగా పక్కన ఉన్న చెట్టు కూలిపోయి విద్యార్థుల మీద పడడంతో 8వ తరగతి చదువుతున్న శ్రీలేఖ అనే విద్యార్థిని కి నడుముకు గాయాలు కాగా మరో 6 మందికి చిన్నపాటి గాయాలు అయ్యాయి. నడుముకు దెబ్బ తగిలిన విద్యార్థినిని అంబులెన్స్ లో గ్రామంలో ఉన్న పి హెచ్ సి కి తరలించి, అక్కడ ఫస్ట్ ఎయిడ్ చేయించి, కర్నూలు జనరల్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు.. ఈ సందరర్భంగా కలెక్టర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న విద్యార్థినిని పరామర్శించారు.. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందచేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యులను ఆదేశించారు..తల్లిదండ్రులతో మాట్లాడి, ఆందోళన చెందవద్దని, విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు..కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సంబంధిత విభాగాల వైద్యులు ఉన్నారు.



# తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు

**నగరపాలక అధికారులతో మంత్రి టి.జి. భరత్ సమీక్ష**
**నగర ప్రగతికి ప్రణాళికలు రూపొందించండి**
**పారిశుద్ధ్యం, కుక్కల సమస్య పరిష్కారానికి దృష్టి సారించండి**
**అభివృద్ధి పనులను గడువులోపు పూర్తి చేయాలి**

కర్నూలు : పల్లెవెలుగు ..... వచ్చే వేసవిలో నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్మార్ట్ సిటీకి ధీటుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రగతి



ప్రణాళికలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత గడువులోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కార్పొరేషన్ పరిధిలోని 52 వార్డుల్లో ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా, అవసరమైన ముందస్తు చర్యలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచాలని, కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సల రోజువారీ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెత్తా సేకరణ వాహనాల కొరత ఉన్నందున, మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని, ఫిర్యాదులు రాకుండా ముందుగానే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని, రహదారుల నిర్మాణం, విస్తరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తగు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి అర్హులందరికీ అందేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష?, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓ జునైద్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర?లత, రామకృష?, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# 34 వ వార్డు వైసిపి కౌన్సిలర్ కోస వరలక్ష్మి అనే భర్త టిడిపిలో చేరిక




ప్రొద్దుటూరు పల్లెవెలుగు, మార్చి, 1 34 వ వార్డు వైసీపీ కౌన్సిలర్ పోసా వరలక్ష్మి, ఆమె భర్త టీడీపీ లో చేరిక.ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న కౌన్సిలర్ పోసా వరలక్ష్మి, భర్త భాస్కర్.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి.పుల్లయ్య,బచ్చల ప్రతాప్, పోసా.వేణు, సాధు గోవిందు, కౌన్సిలర్ అనిల్, %ఒచీఖజ% జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్, కౌన్సిలర్ కమాల్ పాల్గొన్నారు.

# బడ్జెట్ నిరుద్యోగ యువకులకు మోసం చేసే విధంగా ఉంది

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి చింతలయ్య**

నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . ( పల్లెవెలుగు ):రాష్ట్ర ముఖ్యమంత్రి నిర?యం మేరకు రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుద్యోగ యువకులకు కాంట్రాక్టు కార్మికులకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పిల్లల పెళ్లిళ్లకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను మోసం చేసే విధంగా ఉందని నంద్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి చింతలయ్య ఆరోపించారు.ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు విద్యావంతులైన వారందరికీ నెలకు 3000 రూపాయలు ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు బడ్జెట్లో చెప్పలేదు.అలాగే మహిళల సమావేశాల్లో ముస్లింలు గాని ఎస్సీ ఎస్టీలు గాని బీసీలు గానీ మీ పిల్లల పెళ్లిలను గురించి భయపడవద్దు గత ప్రభుత్వము 50 వేలు మాత్రమే అనేక ఆంక్షలు పెట్టి ఇస్తుంది నేను ఎటువంటి ఆలోచనలు పెట్టకుండా లక్ష రూపాయలు ఇస్తాను ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న వాళ్లకు రెండు లక్షల రూపాయలు ఇస్తాను అని హామీ ఇచ్చారు బడ్జెట్లో కేటాయింపులు లేవు మహిళల సమావేశాల్లో ప్రతి మహిళకు 15 ఏళ్లు దాటిన వారికి నెలకు 15 వందల రూపాయలు చొప్పున సంవత్సరానికి 18000 ఇస్తాను అని చెప్పారు.బడ్జెట్లో కేటాయింపులు లేవు. మరియు ఆటో లారీ టాక్సీలకు గత ప్రభుత్వము అనేక ఆంక్షలు పెట్టి 10,000 ఇస్తుంది నేను ఎటువంటి షరతులు పెట్టకుండా అమలు చేస్తాను అని చెప్పారు బడ్జెట్లో లేవు

ప్రధానంగా ఈరోజు టైలర్స్ దే గత ప్రభుత్వము ట్రైలర్లకు



ఈరోజు బడ్జెట్ చూస్తే తెలుస్తుంది. బీసీలకు 50 ఏళ్లు పైబడిన వారికి పెన్షన్ పథకము అమలు చేస్తామన్నారు బడ్జెట్లో వాటి ఊసే లేదు ఇలాగా అందరికీ అన్యాయం చేసే విధంగా బడ్జెట్ ఉంది మరియు రాబోయే రోజుల్లో స్మార్ట్ మీటర్లు తప్పకుండా పెట్టాలి అవి ప్రజలే కొనుగోలు చేయాలి ఇది విద్యుత్తు భారం ఆ తర్వాత ఇంకా పెరుగుతాయి .ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులు అన్నిటిని భర్తీ చేసి అందరికీ ఉద్యోగాలు కల్పిస్తున్నారు అలాగే కాంట్రాక్టు ఉద్యోగ కార్మికులకు రెగ్యులర్ చేస్తామని ఇతర రంగాలవారు ఆందోళన చేసినప్పుడు మా ప్రభుత్వము అధికారంలో వచ్చిన తరువాత అన్ని విధాలుగా మీ అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు వాటిని పైన ఎటువంటి బడ్జెట్ కేటాయింపులు లేవు అలాగే వెనుక ఉన్న రాయలసీమకు నీటి ప్రాజెక్టులకు అరకొర నిధులు తప్ప పూర్తిగా కేటాయింపు లు లేవు కడప ఉక్కు రాయలసీమ హక్కుగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ కి ఎటువంటి నిధులు కేటాయించలేదు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నిధులు కేటాయింపులు సక్రమంగా లేవు. వీటన్నిటితోపాటు విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు కానీ గత ప్రభుత్వంలో వచ్చిన మెడికల్ కాలేజీ ల పున్నమిర్మాణము అభివృద్ధికి నిధులు కేటాయించలేదు రాష్ట్రంలో డాక్టర్ల కొరత ఉన్న డాక్టర్ కోర్స్ చదివేవారు ఇతర రాష్ట్రాలకు వెళ్తున్న మన రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీ ల నిర్మాణము ప్రారంభానికి నిధులు కేటాయింపులు లేవు రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల అభివృద్ధికి నిధులు తక్కువ ఇస్తూ ఇతర దేశాల నుండి వచ్చే కార్పొరేట్ సంస్థలకు నిధులు కేటాయించి ఉద్యోగ కల్పన చూస్తాం అని సంకేతాలు ఇవ్వడము మొండి చేయి చూపడమే అవుతుంది కావున ఇది అన్ని వర్గాల బడ్జెట్ కాదు చంద్రబాబు నారా లోకేష్ పవన్ కళ్యాణ్ గారికి ఉపయోగపడే బడ్జెట్ ఆర్థిక మంత్రి కేశవ్ గారు గమనించాలి, ముస్లింల సంక్షేమం కోసము టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా పనిచేస్తుందని చెప్పే నాయకులు బడ్జెట్ కేటాయింపులు గమనిస్తే ఎటువంటి అభివృద్ధికి ఉపయోగపడని విధంగా ఉంది ఈ బడ్జెట్ లోనే ముస్లింల అన్ని అభివృద్ధికి ఉపయోగించుకుంటా రు కావున ఈ బడ్జెట్ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు అంకెల గ్యారటీతో మోసం చేసే విధంగా ఉందని నంద్యాల కాంగ్రెస్ నాయకుడు దాసరి చింతలయ్య ఆరోపణ చేశారు.

# మండల క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి, ఆధ్వర్యంలో ,,, కుటుంబ సారదులు ఎన్నుకోవడం కొరకు ,,, ఇన్చార్జులు బూత్ కన్వీనర్లకు ఓటర్ లిస్ట్ ,,,,

**నందవరం పల్లె వెలుగు మార్చు 1** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండలం క్లస్టర్ వన్ ఇంచార్జ్ కాసిం వలి కుటుంబ సారథులు ఎన్నుకోవడం కొరకు బూత్ కన్వీనర్ లకు, నాయకులకు, ఓటర్ లిస్టు అందజేశారు. యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, ఈ కార్యక్రమంలో రాయచోటి రామకృషా?రెడ్డి, పేట సామిల్, రాము, సోమన్న ,ఇబ్రహీంపురం నర్సింహులు, నరసింహుడు కైరవాడి వీరేష్, బజారి, సోమల గూడూర్ సుందరం కుమారుడు, పాల్గొన్నారు



# ఏపీ బడ్జెట్ ప్రజాసంక్షేమం, అభివృద్ధి కోసం కాదు ప్రజల పైన భారాలు వేసే బడ్జెట్




నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . ( పల్లెవెలుగు ):కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ మూడు లక్షల ఇరవై రెండు వేల కోట్ల కు పైగా ప్రవేశపెట్టి ప్రజల పైన అదనపు బారాలు వేయనున్నామని సిద్ధంగా ఉండాలని తెలియజేసినట్లుగా ఉందని సూపర్ సెక్స్ పథకాలను ఎన్నికల్లో ప్రవేశపెట్టి మాయమాటలతో గెలిచి నేడు ప్రజలను మరోసారి మోసం చేయడం చంద్రబాబు నాయుడుకి చెల్లుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ, కే మహమ్మద్ గౌ స్, పి వెంకట లింగం, పార్టీ సీనియర్ నాయకులు తోటమద్దులు అన్నారు.ఏపీ బడ్జెట్ ని వ్యతిరేకిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నూనెపల్లి - కోవెలకుంట్ల జంక్షన్ లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పుడు అమలు చేస్తాం ఇప్పుడు అమలు చేస్తాం అంటూ ప్రజలకు అరచేతులలో వైకుంఠం చూపించే విధంగా పాలన కొనసాగుతుందని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో సూపర్ సిక్స్ పథకాలలో కేవలం మూడింటికి మాత్రమే అరకొర నిధులు కేటాయించి మిగిలిన మూడింటిని అమలు చేస్తామో లేదో తెలియజేయలేదని ముఖ్యంగా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, ప్రతి ఇంట్లో ఎంత మంది మహిళలు ఉంటే అంత మందికి నెలకు 1500 రూపాయ లు ఇస్తామని, అదేవిధంగా నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని ,ప్రతి ఏటా 5 లక్షల పైగా ఉద్యోగాలు ప్రకటించి రానున్న కాలంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన వాటి ఊసే లేదని, నైపుణ్యం కోసం కేటాయించిన 1200 కోట్లకు పైగా నిధుల కేటాయించిన ఏమాత్రం సరిపోవని ముఖ్యంగా గత ప్రభుత్వం రైతులను విస్మరించింది మేము అధికారంలోకి వస్తే రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ప్రగల్బాలను పలికినారని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో, ఎరువుల ధరలు తగ్గించడం లో ఘోరంగా విఫలం చెందడమే కాకుండా ధరల స్థిరీకరణ కోసం కేవలం 300 కోట్ల నిధులు కేటాయించడం రైతుల పైన ఉన్న ప్రేమ ఏ పాటిదో తెలియజేస్తుందని అన్నారు. ఇప్పటికే పెరుగుతున్న బారాలను ప్రజలు భరించడంలో అనేక ఇబ్బందులు పడుతు న్నారని ఇదేమి చాలవన్నట్లు ఈ బడ్జెట్ అంతా ప్రజాసంక్షేమం, అభివ ృద్ధి కోసం కాకుండా రానున్న కాలంలో ప్రజల పైన అన్ని రకాల భారాలను పెంచడం కోసమే ప్రవేశపెట్టినట్లుగా బడ్జెట్ ఉందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను నెరవేర్చడంలో మరోసారి ప్రజలందరికీ చంద్రబాబు చుక్కలు చూపించారని ప్రజలు నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ఈ ప్రభుత్వం వచ్చిందే భారాలు వేయడం కోసం అని చెప్పడం ఈ బడ్జెట్లో సారాంశం అర్థం అవుతుందని ఏపీ అంటే అమరావతి పోలవరం అంటూనే అమరావతి కోసం నిధులు కేంద్రం నుండి ఎంత రాబట్టుకుంటారు తెలియజేయలేదని పోలవరం కోసం కేవలం 9,000 కోట్లే కేటాయించడం చూస్తే మరో పదేళ్ల అయినా పోలవరం పూర్తి సాధ్యం కాదని పోలవరం నిర్వాసి తుల కోసం నిధులు కేటాయించడంలో విఫలమైందని ఎంతో ప్రతిష్టాత్మకంగా రాబోయే కాలంలో బానకచర్ల ప్రాజెక్టు కోసం కృషి చేస్తామని చెప్పిన ఈ బడ్జెట్లో దాని మూసే లేదని మాయమాటలతో ప్రజలను మభ్య పెట్టడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకు వెళ్లేందుకు సిపిఎం రానున్న కాలంలో పోరాడుతుందని, ప్రజల పైన భారాలు వేస్తే సిపిఎం పార్టీగా చూస్తూ ఊరుకోబోమని ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.

## బనగానపల్లెలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరితగతిని పూర్తి చేయాలి

### -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



బనగానపల్లె. మార్చి 01 . ( పల్లెవెలుగు ): బనగానపల్లె పట్టణంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన అభివ ృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.బనగానపల్లె పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మంత్రి స్వయంగా పరిశీలించారు. జుర్రేరు వాగులోకి మురికి నీరు కలవకుండా, ప్రత్యామ్నాయంగా కొత్తగా పట్టణంలో నిర్మిస్తున్న ఈ డ్రైనేజీ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు.ఆస్థానం వద్ద సీసీ రోడ్ల రోడ్ల పనులు పరిశీలనలి అనంతరం బనగానపల్లెలోని ఆస్థానం వద్ద సీసీ రోడ్ల అభివ ృద్ధి పనులను మంత్రి పరిశీలించడం జరిగింది. సీసీ రోడ్ల పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని, అదే సమయంలో పనుల నాణ్యతా విషయంలో రాజీపడకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.



# మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ కార్యక్రమం









నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . ( పల్లెవెలుగు ):నంద్యాల స్థానిక నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్లో కరస్పాండెంట్ పర్ల హలీమా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ బాబన్ , ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి , అపుస్మ మాజీ జిల్లా కార్యదర్శి వాసవి స్కూల్ కరస్పాండెంట్ దస్తగిరి , స్కూల్ డైరెక్టర్ మరియు రెడ్ క్రాస్ చైర్మన్ పర్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ , డాక్టర్ బాబన్ మాట్లాడుతూ మార్కుల ప్రతిపాదికగా కాకుండా క్రమశిక్షణ నైతిక విలువలతో అదుతేమైన భవిష్యత్తును మలుచుకోవచ్చునని చదువుకునే వయసులో మొబైల్స్ కు సోషల్ మీడియాతో దూరంగా ఉండటం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ విషయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తొమ్మిది 10వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి . అనంతరం ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



రాజుపాలెం మండలం పల్లెవెలుగు , మార్చి, 1 08.03.2025 వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, కడప జిల్లా ఎస్పీ గారి ఉత్తర్వుల మేరకు రాజుపాలెం ఎస్సై కత్తి వెంకటరమణ గారు స్కూల్ పిల్లల తోటి ఓపెన్ హౌస్ కార్యక్రమం ఈరోజు నిర్వహించడం అయినది.

# 9 నెలలుగా 99 శాతం పెన్షన్లు 1 వ తేదీన విజయంతంగా అందజేస్తున్నాం







### -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

బనగానపల్లె. మార్చి 01 . ( పల్లెవెలుగు ):ఎన్డీయే కూటమి, చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రంలో అభివ ృద్ధి సాధ్యమని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బనగానపల్లె మండలం నందివర్గం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందివర్గంలో పింఛన్ లబ్ధిదారులకు వారి ఇంటి వద్దే ఫించన్లు అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత 9 నెలలుగా 1 వ తేదీన 99 శాతం పింఛన్లను లబ్ధిదారులకు వారి ఇంటి వద్దనే సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సాయంతో ఇవ్వడం జరుగుతుందన్నారు. నేడు ఒక్క బనగానపల్లెలో మండలంలోనే దాదాపు రూ. 5.35 కోట్లు ఫించన్ల పంపిణీ కార్యక్రమం ద్వారా అందజేస్తున్నామని మంత్రి తెలిపారు.మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ ను విజయవంతంగా అమలు చేస్తూ.. ఫించన్ రూ. 4 వేల కు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, పేద ప్రజల అవసరాలను గుర్తించి, వృద్ధులు, వికలాంగులను ఆదుకోవాలనే లక్ష్యంతో పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నేడు సంక్షేమం %--% అభివ ృద్ధిని సమపాళ్లలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు.. నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లు పరుగులు పెట్టిస్తున్నామన్నారు.గత 5 ఏళ్లలో గ్రామాల్లో ఒక్క అభివ ృద్ధి కార్యక్రమం చేపట్టి తట్టెడు మట్టి వేసిన పాపాన కూడా పోలేదన్నారు. పైగా ఆర్థికంగా రాష్ట్రం నష్టపోయేలా నాటి పాలన సాగిందన్నారు.. కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం సహకారంతో, రేయింబవళ్లు కష్టపడుతూ చంద్రబాబు రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత 5 ఏళ్ల పాలనలో పంచాయితీలను, సర్పంచ్ లను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. నేడు పల్లె పండుగ ద్వారా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు వంటి అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బడ్జెట్ లో అన్ని వర్గాలు %--% అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. కానీ కరపత్రిక సాక్షిలో మాత్రంలో బడ్జెట్ పై కూడా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వై నాట్ 175 అన్న వైసీపీకి 11 సీట్లు ఇచ్చి ప్రజలు ప్రతిపక్షం కూడా లేకుండా పక్కన పెడితే, నేడు ప్రజల తరపున అసెంబ్లీలో వాయిస్ వినిపించకుండా ఇళ్లల్లో, క్యాంప్ ఆఫీసుల్లో కూర్చొవడం సరికాదన్నారు. వైసీపీకి ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే విషయం మర్చిపోయి, ప్రతిపక్ష హోదా కోసం పోరాటం చేయడం విడ్డూరమన్నారు.గత 9 నెలల పాలనలో రాష్ట్రంలో ఉద్యోగులు, రైతులు అన్ని వర్గాలకు సంత ృప్తికరమైన పాలన అందిస్తున్నామన్నారు..రాబోయే కాలంలో పోలవరం, అమరావతి కూడా కూగా పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివ ృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.. ఇదే సమయంలో గత ప్రభుత్వంలో అవినీతిని కూడా వెలికితీస్తామన్నారు. నందివర్గంలో గాలికుంటు వ్యాధి నియంత్రణ టీకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రిలి జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నందివర్గం గ్రామంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు, పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

## ప్రతిభ కనబరిచిన నారాయణ పాఠశాల విద్యార్థులు



డోన్ పల్లెవెలుగు మార్చి 01 పల్నాడు జిల్లా చిలకలూరిపేట లో జరిగిన జవహరలాల్ నెహ్రూ మెమోరియల్ అల్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక నారాయణ పాఠశాలలో చదువుతున్న పియుష్, చరణ్ తేజ లు కట విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవశం చేసుకున్నారని కరాటే మాస్టర్ రమణ తెలిపారు. వీరిని ప్రధానోపాధ్యాయులు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ శకుంతల, ఉపాధ్యాయ బ ృందం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లీ తండ్రులు పాల్గొన్నారు.



# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్ ఉత్సవాలు



నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . పల్లెవెలుగు ):నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాల యందు నేషనల్ సైన్స్ డే పురస్కరించుకుని శనివారం సైన్స్ ఫెయిర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తోట శంకరప్రసాద్ మరియు ఇన్నర్ వీల్ సభ్యులు సుశీల, వసుంధర ప్రెసిడెంట్ విజయ మరియు పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ , ప్రిన్సిపల్ మాధవీలత పాల్గొన్నారు.మొదటగా సర్ సి.వి. చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు తదుపరి సి.వి. రామన్ చేసిన పరిశోధనలు భౌతిక శాస్త్రంలో రామన్ సాధించిన అంశాలు గురించి వారి ప్రసంగాలు గురించి ఎం. జి .వి.రవీంద్రనాథ్ విద్యార్థులకు వివరించారు ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సందరాన్నే పురస్కరించుకుని జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తమ విద్యార్థులు తమ విజ్ఞానానికి స ృజనాత్మకతను జోడించి చేసిన ఎన్నో విజ్ఞాన పరమైన ప్రయోగలు చేశారని అందుకు మా ప్రోత్సాహం ఉపాధ్యాయుల సహకారం విద్యార్థుల ప్రతిభ వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం వలన ఇంత అదుతేమైన విజ్ఞాన ప్రయోగాల సందర్శన సాధ్యం అయిందని ఇందుకు క ృషి చేసిన విద్యార్థులకు వారి తల్లితండ్రులకు మరియు ఉపాధ్యాయులకు క ృతజ్ఞతలు తెలియజేసారు.విజ్ఞాన ప్రయోగాల సందర్శన స్థలాలను సందర్శించి ప్రక ృతిలోని ప్రతి వస్తువును స ృజనాత్మకతతో క్రోడీకరించి విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారని అవి కనువిందు చేస్తున్నాయని తెలిపారు. నర్సరీ విద్యార్థుల నుండి మొదలుకొని తోమిదివ తరగతి విద్యార్థుల వరకు వారి స్థాయి సామర్థ్యాలతో తమదైన శైలిలో విజ్ఞానమేలకు రంగులు, హంగులు కలబోశారని విజ్ఞాన శాస్త్ర సంబంధిత చిత్రాలను రంగవల్లులుగా తీర్చిదిద్దారని రకరకాల పండ్లు, కూరగాయలు వాటి ప్రయోజనాల గురించి చక్కగా వివరించారని తెలియజేసారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో అదుతేంగా ప్రదర్శించిన విద్యార్థులకు ఇన్నర్ వీల్ సభ్యులు మరియు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేసి చిన్నరాలను ప్రోత్సహించి ఆశీర్వదించారు.



# ఏప్రిల్ 11న ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు







## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

## ఏప్రిల్ 6వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు ప్రతిష్ఠాత్మకంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**కడప చీఫ్ బ్యూరో, మార్చి 1 : పల్లెవెలుగు** అత్యంత చారిత్రాత్మక ప్రాశస్త్యం గల ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో... టీటీడీ ఈవో జే. శ్యామల రావు, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, డిఆర్వో విశ్వేశ్వర నాయుడులతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చే ఏప్రిల్ 6వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ 11వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే అవకాశం ఉన్నందున.. పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు అత్యంత ప్రముఖులు, ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీతారాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే మంత్రులు, ఇతర ప్రముఖులకు బస సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎలాంటి షార్ట్ సర్క్యూట్ కు అవకాశం లేకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు ముందుగానే ఎలాంటి లోటుపాట్లు లేవని, సక్రమంగా ఉన్నాయని సర్టిఫికెట్ ను విద్యుత్తు అధికారులను ఆదేశించారు. విజయవాడ, హైదరాబాద్, తమిళనాడు నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున బస్సుల ఏర్పాటు అలాగే ఉమ్మడి కడప జిల్లాల నుండి బస్సులను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కడప, రాజంపేట, రాయచోటి వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు సౌకర్యార్థం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల సందర్శనకు బస్సుల ఏర్పాటు, దర్శన సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ ను ఆదేశించారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పబ్లిక్ అడ్రెస్ సిస్టం ద్వారా కడప, రాజంపేట, ఇతర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమాచారం, ఉచిత బస్సుల సౌకర్యం పై ఎప్పటికప్పుడు సమాచారం తెలియచేయాలన్నారు. వచ్చిన భక్తులను గమ్యం స్థానాలకు సురక్షితంగా చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధంగా ఉంచాలని సంభందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, కార్డియాలజిస్టు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్కులు, ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాత్రి వేళలో కల్యాణోత్సవం జరుగుతుంది కనుక విద్యుత్ దీపాలంకరణ తో పాటు.. అత్యంత పటిష్ట చర్యలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు మాట్లాడుతూ.. ఒంటిమిట్టలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 06 నుంచి 15వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మార్చి చివరి నాటికి ఆలయంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, కల్యాణ వేదికను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. కడప జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. ప్రతి 15 రోజులకోసారి పనుల ప్రగతిని సమీక్షిస్తానని చెప్పారు. బ్రహ్మోత్సవాలపై ప్రచార రథాల ద్వారా కడప, అన్నమయ్య జిల్లా ప్రధాన పట్టణాలతోపాటు ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ ప్రకారం పూర్తి చేయాలని , భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని ఇంజనీరింగ్, తదితర శాఖ అధికారులను ఆదేశించారు.

**ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కల్యాణం : ఈవో**

ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వేడుకగా నిర్వహించే ఈ కల్యాణానికి లక్ష మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో టిటిడి అధికారులు, కడప జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఒంటిమిట్ట ఆలయం పరిసరాలు, కల్యాణ వేదిక సమీపంలో ట్రాఫిక్ , భద్రతా, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిక, స్వామివారి తలంబ్రాలు పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి నేపథ్యంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

బ్రహ్మోత్సవాలలో వాహన సేవలు

06.04.2025 (శ్రీరామ నవమి) %--% వృషభ లగ్నంలో ఉ. 9.30 %--% 10.15 గం.ల మధ్య ధ్వజారోహణం, సా.7 గం.లకు శేష వాహనం

07-04-2025 వేణుగాన అలంకారం హంస వాహనం

08-04-2025 వటపత్రసాయి అలంకారం సింహ వాహనం

09-04-2025 నవనీతకృష? అలంకారం హనుమంత వాహనం

10-04-2025 మోహినీ అలంకారం గరుడసేవ

11-04-2025 శివధనురాణే అలంకారం శ్రీ సీతారాముల కల్యాణం (రా౹౹ 8.30 గం౹౹లకు), గజవాహనం.

12.-04-2025 రథోత్సవం

13-04-2025 కాళీయమర్ధన అలంకారం అశ్వవాహనం

14-04-2025 చక్రస్నానం ధ్వజావరోహణం(రా౹౹ 7 గం౹౹)

15-04-2025 ౹%--% పుష్పయాగం(సా౹౹ 6 గం౹౹). ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పటిష్ట బారికేడింగ్ ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డీఏ , మెప్మా పీడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు, టూరిజం అధికారి సురేష్ , డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డీపీఓ రాజ్యలక్ష్మి, ఆర్టీసీ ఆర్ ఎం ప్రసాద్ రెడ్డి, టిటిడి పిఆర్వో రవి, సమాచార శాఖ ఏడి వేణుగోపాల్ రెడ్డి, టిటిడి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు జాగ్రత్తగా వ్రాయండి

## - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల ప్రతినిధి. మార్చి పల్లెవెలుగు )**:నంద్యాల జిల్లా వెలుగోడు గ్రామంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులతో ఫోన్ ద్వారా ముచ్చటించి ఇంటర్మీడియట్ పరీక్షలు జాగ్రత్తగా వ్రాయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. శనివారం వెలుగోడు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ నందు చదువుతున్న మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడంతో పరీక్షను ఎలా రాశారు ఎలా చదువుతున్నారు అనే వివరాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థినులతో ఫోన్లో సంభాషించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయము నందు ఎలాంటి భయాందోళనలు చెందకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలని పరీక్షలు ఎలా రాయాలి ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అని విద్యార్థులకు సూచనలను ఇచ్చారు. విద్యార్థులు పరీక్షలను ప్రశాంతంగా 100% ఉత్తీర?త సాధిస్తామని నంద్యాల ఎంపీ డాక్టర్ శబరికి విద్యార్థులు చెప్పారు. అందుకు వారు సంతోషించి మీకు ఎలాంటి సహాయం కావాలన్న నేను ముందు ఉండి మీకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇవ్వడం, పరీక్షల గురించి వివరాలు తెలుసుకున్నందుకు వెలుగోడు మండల విద్యాశాఖ అధికారులు నంద్యాల ఎంపీ శబరి కి ధన్యవాదములు తెలిపారు.

## మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం - 2025.

**అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలు.**

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలోని పోలీస్ స్టేషన్లో**

**మహిళలు,విద్యార్థినిలకు ఓపెన్ హౌస్.**

**అవగాహన ర్యాలీలు నిర్వహించిన.... కర్నూల్ జిల్లా పోలీసులు.**

**మహిళలు మరియు చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం...**

**కర్నూల్ జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ ఐపీఎస్ .**





**కర్నూలు పల్లెవెలుగు** .మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మెడికల్ క్యాంపు, ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు. మహిళా పిఎస్ డిఎస్పి శ్రీ శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి పోలీసులు ఐ సి డి ఎస్ ఇతర శాఖల వారు కలిసి మహిళ ల భద్రత ,హక్కులు సాధికారతపై అవగాహన ర్యాలీ చేపట్టారు మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని,స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్ మరియు మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన బాలికలందరూ మంచిగా చదువుకొని సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడాలని తెలిపారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 7777877722 కు నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

# ఆర్థిక కష్టాలున్నా హామీలు అమలుచేసే దిశలో ముందుకు వెళ్తున్నాం..



## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## .. పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్

**కర్నూలు : పల్లెవెలుగు** .....రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు మంచి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని బంగారుపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. పింఛన్ల పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆయన లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని.. సమయానికి పింఛన్ అందజేస్తున్నారని మహిళలు మంత్రితో చెప్పారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సూపర్ 6 హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. దేశ విదేశాల్లోని పెట్టుబడిదారులు ఏపీవైపు చూసే పరిస్థితిని కల్పిస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇండస్ట్రియల్ పాలసీ వల్ల ఏపీకి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కష్టపడుతున్నట్లు తెలిపారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. పరిస్థితులను అర్థం చేసుకొని ప్రజలందరూ ఓపికతో ఉండాలని కోరుతున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యస్. రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు మరియు చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం

**నంద్యాల క్రైమ్. మార్చి 01 . ( పల్లెవెలుగు )**:మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూల్ రేంజ్ డిఐజి కోయ.ప్రవీణ్ ,నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మెడికల్ క్యాంపు, ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు. నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మంద జావళి , జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ మరియు ఐ సి డి ఎస్ ఇతర శాఖల వారు కలిసి మహిళల భద్రత ,హక్కులు సాధికారతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని,స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైస్డ్ యాప్స్ మరియు మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. బాలికలందరూ మంచిగా చదువుకొని సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడాలని తెలిపారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , నంద్యాల పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9154878120 మరియు ల్యాండ్ నెంబరు 08514 225097 నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.



# యాగంటిలో భక్తి శ్రద్ధలతో శివదీక్ష విరమణ

## దీక్ష విరమించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామభూపాల రెడ్డి

## దీక్ష విరమణలో పాల్గొన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె మార్చి 1 ( పల్లెవెలుగు )** మహాశివరాత్రి ఉత్సవ ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజున శనివారం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి శివదీక్ష విరమణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. మండల, అర్ధమండల శివదీక్ష చేపట్టిన శివ స్వాములు తమ సమీపంలోని ఆలయాల్లో ఇరుమడి ధరించి పాదయాత్రగా బయలుదేరి యాగంటి ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో ఇరుముడి దించి, మాలవిసర్జన చేసి శివదీక్ష విరమించారు. పాతపాడు నుంచి పాదయాత్రగా వచ్చిన శివస్వామి కాటసాని రామభూపాల్ రెడ్డికి ఆలయ ఈవో బి చంద్రుడు మేళతాలతో ఎదురేగి ఆలయ సంప్రదాయరీతిలో వేదమంత్రోచ్ఛారణాల మధ్య పూర?కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పూరా?హుతి కార్యక్రమంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమా మహేశ్వరమ్మ వారి తనయుడు కాటసాని శివ నరసింహరెడ్డిలు హెూమమంలో పాల్గొన్నారు. అనంతరం దీక్ష విరమణ చేసేందుకు విచ్చేసిన శివ స్వాములకు, వారి కుటుంబ సభ్యులకు, భక్తులకు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ ఉమామహేశ్వర నిత్య అన్నదాన సత్రంలో అన్నదాన వితరణ కావించారు. ఈ కార్యక్రమంలో నిత్యాన్నదానసత్రం ప్రధాన కార్యదర్శి మల్కిరెడ్డి దస్తగిరి రెడ్డి, ట్రెజరర్ వై రామారెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ బుచ్చిరెడ్డిలు పాల్గొన్నారు.

**దీక్ష విరమణలో పాల్గొన్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి** యాగంటి ఉమామహేశ్వర శివ దీక్ష విరమణ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడి పాల్గొన్నారు. కాటసాని రామభూపాల రెడ్డి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే ఆకాంక్షతోనే ప్రతి ఏటా శివదీక్ష పాటిస్తున్నారని అన్నారు. కాటసాని కుటుంబ హయాంలోనే యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి జరిగిందన్నారు.



# సామాజిక పెన్షన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



తాడేపల్లిగూడెం చీఫ్ బ్యూరో (నవాబుపాలెం): మార్చి 1, పల్లెవెలుగు సామాజిక పెన్షన్ లను సద్వినియోగం చేసుకుని ...బల్పడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు శనివారం తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ల నగదును అందజేశారు. పింఛన్లను అందజేస్తున్న సందరరేలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లబ్ధిదారులను కుశల ప్రశ్నలు వేస్తూ ఆరోగ్యం బాగుందా, ఇంటికి వచ్చి పెన్షన్ అందజేస్తున్నారా, నెలకు ఎంత ఇస్తున్నారు, ఎవరైనా డబ్బులు అడుగుతున్నారని అని ఆరా తీశారు. లబ్ధిదారులు స్పందిస్తూ మొదటి తేదీన వేకువజామునే ఇంటి వద్ద పింఛన్ అందుకుంటున్నామని, ఇబ్బందులు ఏమీ లేవని సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం వ ృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో పింఛ ను మొత్తాన్ని పెద్ద ఎత్తున పెంచి అందజేయడం జరుగుతుందన్నారు. పింఛను సద్వినియోగం చేసుకొని ఖర్చులు పోను నెలనెలా కొంత మొత్తాన్ని . పొదుపు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 25 రకాల పింఛన్లను 2,26,044 మంది లబ్ధిదారులకు రూ.96.61 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నూరు శాతం పింఛన్లు పంపిణీని వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



పింఛన్దారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లను అందజేయాలని ఏదైనా ఫిర్యాదు అందుకే చర్యలు తప్పవని హెచ్చరించారు. పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, తహసిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో ఎం.విశ్వనాథం, సర్పంచ్ మద్దుకూరి గంగా భవాని, డిఆర్డిఏ ఏపీవో పెన్షన్స్ టి.మురళీక ృష?,, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజావరోహణంతో ముగిసిన యాగంటి బ్రహ్మోత్సవాలు

## వైభవంగా నాగవల్లి,వసంతోత్సవం,తెప్పోత్సవం



బనగానపల్లె మార్చి 1 పల్లెవెలుగు ) బనగానపల్లె మండలం ప్రముఖ సేవలు యాగంటి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో గత నెల 25 నుంచి నుండి మార్చి 1శనివారం వరకుఅత్యంత వైభవంగా జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సాయంత్రం ధ్వజావరోహణంతో ముగిశాయి. వరుసగా ఐదు రోజులపాటు జరిగిన ఈ బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీ ఉమామహేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. భక్తుల కోసం ఆలయ ఈవో బి చంద్రుడు,యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి చంద్రమౌళి రెడ్డిలు ఆలయ సిబ్బంది ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉదయం యాగంటి శివదీక్ష విరమణ అనంతరం ఆలయ సిబ్బంది ,అర్చకస్వాముల ఆధ్వర్యంలో నాగవల్లి, వసంతోత్సవం, తెప్పోత్సవం కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ధ్వజా అవరోహణతో ముగిసిన బ్రహ్మోత్సవాలు సాయంత్రం ధ్వజా అవరోహణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి.



# పదవరగతి పరీక్ష ఫలితాలలలో మన జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా కృషియాలి.




**మార్చి 17 నుండి ఏప్రిల్ 01 వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు.**

**అధికార్లు సమన్వయంతో పనిచేసి పదవతరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలి.**

**జిల్లాలో 135 కేంద్రాల్లో హాజరు కానున్న 24,909 మంది విద్యార్థులు.**

**జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ...**

భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 1 పల్లెవెలుగు పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పక్కా ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు

శనివారం స్థానిక యస్ ఆర్ కెఆర్ ఇంజనీరింగు కాలేజీలో పాఠశాల విద్యాశాఖ అధర్యంలో ఏర్పాటుచేసిన పదవతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పదిపరీక్షల ఏర్పాట్లపై అధికారులతో పలు సూచనలు చేసి,దిశానిర్దేశం చేశారు. మార్చి 17 నుండి ఏప్రియల్ 01 తేదీ వరకు పదవ తరగతి రెగ్యులరు వారికి, 17 నుండి మార్చి 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రెగ్యులరు, ప్రైవేటు కలిపి జిల్లాలో 128 కేంద్రాల్లో 24,393 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు.ఓపెన్ స్కూల్స్ నుండి రెగ్యులరు, ప్రైవేటు మొత్తం 516 మంది విద్యార్థులకు గానూ 7 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొత్తం 135 కేంద్రాల్లో 24,909 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు.విద్యార్థులు ఉత్తీర?శాతంతో పాటు ఉన్నత ప్రమాణాలు పెరిగే విధంగా పద్యాలు ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. పరీక్షా సమయంలో ఎటువంటి చిన్న సమస్య వచ్చినా ఉన్నతఅధికారులు ద ృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిశీలించుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో ఏటువంటి పరిస్థితులోను సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించ కూడదన్నారు. ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా, వివాదాలకు తావు లేకుండా సమర్థ వంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంటును, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, 6 ఫ్లయింగు స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. జిరాక్సు, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. ప్రశ్నా పత్రాలను నిల్వ ఉంచుటకు



స్టేషన్లలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలన్నారు.రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చూడాలని, రక్షిత త్రాగునీరు,టాయిలెట్ సదుపాయం, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను నిర్వహించి అత్యవసర మందులు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. అన్ని కేంద్రాలను ప్రతి రోజు సందర్శించి ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ,పరీక్షల నిర్వహణ అధికారి,సహాయ సంచాలకులు యన్. సత్యనారాయణ, డివైఇవోలు యం. రమేష్,యం.వి. సత్యనారయణ, డిసిఇబి కార్యదర్శి జి.వి.శ్రీనివాస రావు,మండల విద్యాశాఖ అధికారులు,చీఫ్ సుపడేంట్లు, రూటు ఆఫీసర్లు,స్క్వాడ్ అధికారులు,జిల్లా విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులను జాతి మరిచిపోదు



కొత్తపల్లి:( పల్లెవెలుగు ) ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులను మాదిగ జాతి ఎప్పుడు మర్చిపోదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా సీనియర్ నాయకుడు కొండే పోగు నాగరాజు, ఎంఎస్పి మండల అధ్యక్షుడు కనక నాగన్న అన్నారు. శనివారం మండల కేంద్రలోని ఎస్సీ కాలనీ నందు, పోలీసు స్టేషన్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాదిగ అమరవీరుల దినోత్సవం కార్యక్రమం. నిర్వహించారు. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాదిగ జాతి భవిష్యత్తు కోసం అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వ ృధా కావని వారి త్యాగాలు చిరస్మరణీయం అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందక ృష? మాదిగ నాయకత్వంలోనే మాదిగ జాతికి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. మాదిగ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా. హైదరాబాదులో స్తూపం నిర్మించి, ఐదు ఎకరముల స్థలములో మ్యూజియం నిర్మించాలని కోరారు. మాదిగ అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా, వారికి అండగా ఉండేలా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు ఒకటి 2024న ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో మాదిగల చిరకాల ఆకాంక్ష, అమరవీరుల త్యాగాలు వారి ఆశించిన ఆశయం,కలలు సాకారం అయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కనుక మాసుమయ్య, చాట్ల సుజ్ఞానం, కొండం అశోక్, బాలచంద్రుడు, రాజశేఖర్, మహేష్, క ృషా?, జయరాజ్, సుంకన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు ఆధునీకరించేందుకే రీ సర్వే జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి







భీమవరం: మార్చి 1, పల్లెవెలుగు రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులను గుర్తించి రికార్డులు ఆధునీకరించేందుకే రీ సర్వే నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెంలో రీ సర్వే గ్రౌండ్ ట్రూతినింగ్ పనులను, సరిహద్దుల మ్యాపులను శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నేలపైన వేసిన బరకం పై కూర్చుని రైతులతో రీ సర్వే గ్రామసభలో పాల్గొన్నారు. తొలుత రైతులతో మాట్లాడుతూ రీ సర్వే ప్రయోజనాలను వివరించి, వారికి ఉన్న సందేహాలను నివ ృత్తి చేశారు. అధికారులు ముందుగా మీకు నోటీసులు అందజేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే పనులకు సంబంధించి రైతులు అధికారులకు సహకరించాలని అన్నారు. దస్తావేజులలో తప్పులు ఏమైనా ఉంటే అధికారులు ద ృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించటం జరుగుచుదన్నారు. సర్వే నిర్వహించే ముందు భూ యజమానులకు తెలియజేయాలని వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు అభ్యంతరాలు ఏమైనా తెలియజేస్తే నమోదు చేసుకోవాలని అన్నారు. రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులను గుర్తించి రికార్డులు ఆధునీకరణ చేసేందుకు ప్రయోగాత్మకంగా తప్పులు లేకుండా సర్వే నిర్వహిస్తున్నారన్నారు. రైతులకు ముందుగా సమాచారం అందించిన తర్వాతే సర్వే నిర్వహించాలన్నారు. రైతులు అభ్యంతరాలను ప్రామాణికంగా తీసుకుని వాటిని నివ ృత్తి చేయాలని అన్నారు. దస్తావేజులు తప్పులు ఉంటే సరిచేయాలని సూచించారు. గ ృహ నిర్మాణాలకు లబ్ధిదారులను ప్రోత్సహించాలి.. జిల్లా కలెక్టర్ నవాబుపాలెం గ్రామంలో పేదల లేఔట్ ను పరిశీలించారు. ఎంతమంది లబ్ధిదారులు గ ృహ నిర్మాణాలు చేసుకున్నారు తదితర వివరాలను తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. స్థానిక మహిళలు మాట్లాడుతూ మంచినీటి సౌకర్యం కల్పించాలని, రహదారులు నియమించాలని తదితర సమస్యలను జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచినీటి సదుపాయం ఏర్పాటుపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులను ప్రోత్సహించి గ ృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలనీ గ ృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. ఈ-శ్రమ పోర్టల్ నందు అసంఘటిత కార్మికులను నమోదు చేయించాలి.. గ్రామ పరిధిలోని అసంఘటిత కార్మికులను నూరు శాతం నమోదు చేయించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు మంచి సర్వీసులను అందించి మన్ననలను పొందాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఉత్తమ సర్వీసులను అందించాలి... గ్రామంలో రిస్క్ ప్రెగ్నెన్సీలు ఏమైనా ఉన్నాయా అని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. తల్లులు, గరపేతులు, చిన్నారులలో రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందించాలన్నారు. గరపేతులకు నిరీ?త కాలంలో తగిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందించాలన్నారు. వివిధ రకాల క్యాన్సర్లను గుర్తించడానికి చేస్తున్న సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, గ ృహ నిర్మాణ శాఖ ఈఈలు బి.వెంకటరమణ, జి.పిచ్చయ్య, డిఈ వైవి వెంకటేశ్వరరావు, తహసిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో ఎం విశ్వనాథం, విలేజ్ సర్వేయర్ వినయ్ కుమార్, వీఆర్వో, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 90.73 శాతం పింఛన్ల పంపిణీ

కొత్తపల్లి:( పల్లెవెలుగు ) మండలంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం 90.73 శాతం పూర్తి అయిందని ఎంపీడీఓ మేరి శనివారం తెలిపారు. మండలంలో 12 గ్రామ పంచాయతీలలో సుమారు 4153 మంది వివిధ రకాల పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. వారికి మార్చినెల సామాజిక పింఛన్ పంపిణీని సచివాలయ సిబ్బంది 3768 మంది లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. ఇంకా 385 మంది లబ్ధిదారులు మిగిలి ఉన్నారని దీంతో 90.73 శాతం పింఛన్ పంపిణీ పూర్తి అయిందని వెల్లడించారు. మిగిలిన వారికి త్వరగా పూర్తిచేస్తామని పేర్కొన్నారు.

# పదోన్నతి పొందిన ఉద్యోగులకు సన్మానం

కొత్తపల్లి: ( పల్లెవెలుగు ) గ్రామ రెవెన్యూ అధికారులుగా పనిచేస్తూ పదోన్నతి పొందిన ఇద్దరు ఉద్యోగులకు తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉమారాణి, సిబ్బందితో కలసి శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయం పరిధిలోని శివపురం గ్రామ వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న బాబుమియా ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్లుగా గుమ్మడాపురం గ్రామ వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న మౌలాలిని ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పదోన్నతులు వచ్చాయన్నారు. వీరు అక్కడకూడా విధుల పట్ల నిబద్ధత కలిగి పనిచేయాలని కోరారు. అనంతరం వారిని పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి విడ్కోలు పలికారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకు రూ. కోటితో వీవర్స్ శాల ఏర్పాటు



**వివర్స్ కాలనీ మొత్తం 8 సీసీ రోడ్లు వేస్తున్నాం,,,,**

**అర్హులైన వారందరికీ పెన్షన్లు అందిస్తాం,,,,,**

**రెండు నెలలో తల్లికి వదనం అందిస్తున్నాం,,,,,**

**పెన్షన్ పంపిణీ లో,,,**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ,,,,,**

ఎమ్మిగనూరు పల్లెవెలుగు మార్చ్ 1 ఎమ్మిగనూరు చేనేత కార్మికులకు రూ. కోటి రూపాయలతో వివర్స్ శాల ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 26వ వార్డులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడక్కడ అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. అతి త్వరలోనే పేదలందరికీ టిడిక్కో గ ృహాలు అందించడం జరుగుతుం దన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మిగిలిన శాతాన్ని పూర్తి చేస్తామని, వీవర్స్ కాలనీలోని ఉన్న మొత్తం ఎనిమిది లైనులకు సీసీ రోడ్డు ఏర్పాటుకు సిద్ధం చేశామని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి ఉపాధి, తాగడానికి నిల్లు సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు పోతున్నానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా రెండు నెలలో తల్లికి వదనం నగదు ప్రైవేట్, ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందరికీ కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మరోపక్క అన్నదాత సుఖీభవ 20 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. బీసీల కోసం ఆదరణ పథకం కింద పనిముట్లు ఇచ్చేందుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచింది, బడ్జెట్ లో ఎక్కడైనా ఒక్కరూపాయి కూడా కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచలేదని తెలిపారు. వార్డు, వార్డు, పల్లె, పల్లెకు సీసీ రోడ్లు వేస్తున్నామని, గత ఎమ్మెల్యే ప్రజలకు పలకరించిన పాపాన ఎక్కడ లేదని ఆరోపించారు. వేసవిలో ద ృష్టిలో పెట్టుకొని శివారు ప్రాంతాల్లో మైక్రో ఫిల్టర్, ట్యాంకర్ల ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రాలయం రాగవేంద్ర స్వామి ఆలయ పర్యటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్


Shanthi Kumar Kakarla

ఈరోజు కర్నూలు జిల్లా మంత్రాలయం రాగవేంద్ర స్వామి ఆలయ పర్యటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ గారిని కలిసి

దేవనకొండ మండలంలో విద్యార్థుల భవిష్యత్తు మరియు దేవనకొండ మండలం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది డీవీఎంసీ సభ్యులు :కాకర్ల శాంతికుమార్ కర్నూలు జిల్లాలో రెండో అతిపెద్ద మండలం దేవనకొండ చాలా దశాబ్దాలగా అన్ని రకాలుగా వెనుకబాటుతనానికి గురవుతున్న మండలం.

1. యువగళం పాదయాత్ర లో భాగంగా దేవనకొండ మండలంలో కూడా తమరు పాదయాత్ర చేశారు ఇక్కడ పరిస్థితులు బాగా తెలుసు కరువు పరిస్థితులు ఫ్యాక్షన్ తో

ఈ మండలం అన్ని రకాలుగా అన్యాయానికి గురైంది ఈ మండలంలో పేద విద్యార్థుల కోసం చెప్పుకోదగ్గ ప్రభుత్వ విద్యా సంస్థలు ఏమీ లేవు తమరు దయ వుంచి ఇక్కడ మోడల్ స్కూల్,

"ప్రభుత్వ డిగ్రీ కళాశాల



మరియు బీసీ ఎస్టీ మైనార్టీ బాల బాలికల వసతి గృహం ఏర్పాటు చేస్తే ఈ మండలంలోని పేద విద్యార్థులకు మంచి తో పాటుగా ఈ మండలం వెనుకబాటు తనం పోతుంది.

**2. మండల కేంద్రంలో ఉన్న ఏకైక**

ప్రభుత్వ %ణచీ (ణవవ చీశీఅటఅవస ుతీఅఝఱశ్రీ%) హాస్టల్ సొంత భవనాలు లేవు అని మూసి వేయడం జరిగింది

ఈ ప్రాంతంలో వలసలు ఎక్కువ తల్లిదండ్రులు వలస పోతే విద్యార్థులను ప్రభుత్వ హాస్టల్ నందు వదిలి వెళ్లేవారు ఇప్పుడు ఆ పరిస్థితి లేదు దీని ద్వారా

పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుంది తమరు దయవుంచి తిరిగి %ణచీ (ణవవ చీశీఅటఅవస ుతీఅఝఱశ్రీ%) హాస్టల్ సొంత భవనాలతో ప్రారంభించాలని కోరుతున్నాను. 3.దేవనకొండ మండల గ్రామ యువకుల



చిరకాల కోరిక క్రీడా మైదానం క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయి. అలాగే, మానసిక ఉల్లాసం కలిగిస్తాయి అని తెలిసి కూడా ఈ మండలంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ అధికారులు మైదానం కి భూమి కేటాయించకుండా కొంత మంది వ్యక్తులకు దరదత్తం చేశారు తమరు దయ ఉంచి దేవనకొండ లో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. 4.దేవనకొండ మండల కేంద్రంలో ఉన్న ఉర్దూ పాఠశాల ను సొంత భవనంలో కొనసాగించాలి ప్రస్తుతం అరకొర వసతులతో దేవనకొండ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్య చెబుతున్నారు. తక్షమే నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేసి ముస్లిం మైనార్టీ పేద విద్యార్థులకు విద్యను అందించాలి కోరుతున్నాను. పై సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను అని మంత్రి గారు హామీ ఇచ్చారు.

# రాఘవేంద్ర స్వామి గురు వైభోత్సవాలలో మంత్రి లోకేష్ తో కలిసి పాల్గొన్న ఎం.పి నాగరాజు

**కర్నూలు పల్లెవెలుగు**..... కర్నూలు జిల్లా మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్రస్వామి గురు వైభవోత్సవ వేడుకల్లో రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. ముందుగా గ్రామ దేవత మాంచలమ్మను, అనంతరం గురు రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న వారు.. గురు వైభోత్సవాలలో భాగంగా మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదుకాభిషేకం , పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పీఠాధిపతి మంత్రి , ఎం.పిలను దీవిస్తూ సన్మానించారు...అంతకుముందు హెలికాప్టర్ ద్వారా మంత్రాలయం స్కూల్ గ్రౌండ్ కి చేరుకున్న మంత్రికి లోకేష్ కి ఎం.పి నాగరాజు స్వాగతం పలికారు..ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎం.ఎల్.సి బీ.టి నాయుడు, మంత్రాలయం టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి మరియు టీడీపీ నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# మంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి, స్వాగతం పలికిన.. .కర్నూల్ జిల్లా ఎస్పీ.



**కర్నూలు పల్లెవెలుగు**......కర్నూలు జిల్లా , మంత్రాలయం దేవస్థానం పర్యటనలో భాగంగా రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి,ఐటి,ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీసి శాఖా మంత్రి వర్యులు నారా లోకేష్ శనివారం ఉదయం మంత్రాలయం చేరుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంత్రివర్యులకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

# ఉగాది ఏర్పాట్లపై సన్నాహక సమావేశం



**శ్రీశైలం మార్చి 1( పల్లెవెలుగు )**మార్చి 27 తేదీ నుంచి 31 తేదీ వరకు ఉగాదిమహోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. ఐదురోజులపాటు జరుపబడనున్న ఈ మహోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై కార్యాలయంలోని సమావేశభవనములో కార్యనిర్వహణాధికారివారు (01.03.2025) సన్నాహకసమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేవస్థానం డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి, అర్చకస్వాములు, వేదపండితులు, ఆధ్యాపక, (స్థానాచార్యులు) అన్ని శాఖల అధికారులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. సమావేశ ప్రారంభంలో కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ఉగాది ఉత్సవాలకు కరా?టక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండే కాకుండా మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా షోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని కోణాల నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఆయా ఏర్పాట్లన్నీ పూర్తి చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉగాది ఉత్సవాలు మార్చి 27 తేదీన ప్రారంభమవుతున్నప్పటికీ వారం రోజులు ముందుగానే భక్తులు. క్షేత్రానికి వేదుకునే అవకాశం ఉందని చెబుతూ, ఈ నెల 20 తేదీకంతా కూడా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు.

**శ్రీస్వామిఅమ్మవార్ల కైంకర్యాలు** ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటి లోపం లేకుండా పరిపూర?ంగా జరగాలని ఆదేశించారు. అదేవిధంగా పూజాదికాలు అన్నీ నిర్దేశించబడిన సమాయానికంతా ప్రారంభించాలని అన్నారు.

**కాలిబాట మార్గములో ఏర్పాట్లు** ఉత్సవాలకు కాలిబాట మార్గములో అనగా వెంకటాపురం, నాగలూటి, దామెర్లకుంట్ల, పెద్దచెరువు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం మీదుగా క్షేత్రానికి వస్తారని, కావున కాలిబాట మార్గములో తగిన సదుపాయాలను కల్పించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. ముఖ్యంగా భక్తులకు మంచినీటిని అందించడములో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు.

**మంచినీటి సరఫరా** భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా నీటిసరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రత్యేకమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించి ఆ క్రమంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహాశివరాత్రిలో వేయబడ్డ మంచినీటి కుళాయిలన్నింటిని కూడా ఉగాది ఉత్సవాలలో కూడా. వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా సాక్షిగణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం మరియు కైలాద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరాకు చర్యలు



తీసుకోవాలన్నారు. ఇంకా దర్శనం క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా చేయాలన్నారు. కాగా కైలాసద్వారం వద్ద అదనపు సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం 8 ట్యాంకుల ఏర్పాటు ఉండాలన్నారు. అదేవిధంగా కైలాసద్వారం నుండి భీమునికొలను మార్గములో 1000 లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మార్గములో ఆరేడుచోట్ల ఈ ట్యాంకుల ఏర్పాట్లు ఉండాలన్నారు.

# నాణ్యత...పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ధరలతో ఎస్.కె. ఫర్నీచర్.

**-మూడు రకాల మెగా కాంబో ఆఫర్స్.**

**-పేద,మధ్య,ధనికవర్గాలకు మెచ్చే ఫర్నీచర్**

**-టిడిపి రాష్ట యువనాయకులు ఎన్.ఎం.డి. ఫయాజ్**



**నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . (పల్లెవెలుగు ):**నంద్యాల జిల్లా కావడంతో అన్ని వర్గాలకు అనుగుణంగా నాణ్యత,పేద,మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరలలో ఎస్.కె.ఫర్నీచర్ ఏర్పాటుచేయడం ఆనందదాయకం అని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్.ఎం.డి. ఫయాజ్ పేర్కొన్నారు.నంద్యాల పట్టణం పద్మావతి నగర్లో ఎస్.కె.ఫర్నీచర్ యజమానులు ఎస్.కె. సుభాన్,కరిముల్లా లు నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్.కె.ఫర్నీచర్ దుకాణాన్ని ఎన్.ఎం.డి. ఫయాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా దుకాణంలో హైదారాబాద్ లాంటి నగరాల్లో లభించే రకరకాల మోడల్స్ ను చూసి సంతృప్తి చెందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా కావడం,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇలాంటి వ్యాపారాలు ప్రారంభం కావడంతో నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని అన్నారు.ఎస్.కె.ఫర్నీచర్ లో యజమానులు ముఖ్యంగా నాణ్యతపై దృష్టి పెట్టి పెద్ద,మధ్య,ధనిక వర్గాలకు దృష్టిలో పెట్టుకొని వారి కలల కు అనుగుణంగా ఫర్నిచర్ దొరుకుతుందని అన్నారు.అనంతరం యజమానులు కరీముల్లా, సుభాన్ లు మాట్లాడుతూ నంద్యాల కస్టమర్ దేవుళ్ళు గతంలో పద్మావతి నగర్ ఆర్చి ఎదురుగా పెట్టిన మా దుకాణాన్ని ఆదరించడంతో,నాణ్యత ఉంటాయని నమ్మకాన్ని ప్రజల్లో కల్పించామని అన్నారు.అందరికీ అందుబాటులో ఉండేవిధంగా పద్మావతి నగర్ లో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేస్తామని అన్నారు.ప్రజలకు మూడు రకాల మెగా కాంబో ఆఫర్స్ ఏర్పాటు చేశామని అన్నారు.లక్షరూపాయలు కు 100 వస్తువులు,50 వేలకు 50 వస్తువులు,25 వేలకు 25 వస్తువులు అందిస్తున్నామని పేర్కొన్నారు.పెద్ద,పెద్ద నగరాల్లో లభించే అన్ని మోడల్స్ అందుబాటులో ఉంటాయని,మీకు నచ్చిన వాటిని మాకు చూపిస్తే మీరు కోరుకున్న విధంగా తయారు చేసి ఇస్తామని అన్నారు.నంద్యాల ప్రజలు ఒక్కసారి మా దుకాణాన్ని సందర్శించాలని కోరారు.మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి తనయుడు మనీష్ రెడ్డి దుకాణాన్ని సందర్శించి నంద్యాల ప్రజలకు అనుగుణంగా మంచి,మంచి ఫర్నిచర్ అందుబాటులోకి తీసుకొచ్చారు అన్నారు.నంద్యాలలో ఏ దుకాణంలో లేనటువంటివి ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బన్నూరు రామలింగా రెడ్డి,బుగ్గ రాముడు,వార్డ్ ఇన్చార్జి సర్దార్,నేరెళ్ళ అశోక్,సిఐ లు ఇస్మాయిల్,మల్లికార్జున గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత నగరంగా తిరుపతిని మార్చుదాం.



## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 1 పల్లెవెలుగు**

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వఛ్ సర్వేక్షణ్ లో భాగంగా ప్లాస్టిక్ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్థానిక అన్నమయ్య కూడలి నుండి దండి మార్చ్ (ఎమ్మార్ పల్లి) కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మానవాళికి ముప్పు కలిగించే ప్లాస్టిక్ ను నియంత్రించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అన్ని చేపడుతున్నామని అన్నారు. 120 మైక్రాన్స్ కంటే ఎక్కువ ఉన్న ప్లాస్టిక్ వస్తువులు వినియోగించారాదని అన్నారు. ఈ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా గుడ్డ బ్యాగుల, పేపర్ కవర్లు వినియోగించేలా ప్రజలకు దుకాణదారులు అవగాహన కల్పించాలని అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఈ ప్లాస్టిక్ నిషేధానికి పూర్తి సహకారం అంది స్తామని తెలిపారని అన్నారు. బయటి ప్రాంతాల నుండి ఎక్కువ ప్లాస్టిక్ కవర్లు వస్తున్నాయని వాటిని అరికట్టాలని కోరారని అన్నారు. కలెక్టర్






తో చర్చించి వాటి నియంత్రణకు చర్యలు చేపడతామని అన్నారు. నగరంలో ప్లాస్టిక్ నిషేధంపై తనిఖీలు చేస్తామని, నిబంధనలు అతిక్ర మించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ర్యాలీ లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, అర్బన్ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి.పీ. మహా పాత్ర, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు మహేష్, రాజు, రమణ, మధు, లలిత, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, మెప్మా కృష?వేణి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని భవన నిర్మాణాలను ఉపేక్షించొద్దు.

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 1 పల్లెవెలుగు** నగరంలో అనుమతులు లేని భవనాల నిర్మాణాలు జరగకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని 19 వ వార్డు కార్పొరేటర్ ఆరణి సంధ్య, ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి న్యూ బాలాజి కాలని, టిటిడి ప్లాట్స్, ఎస్.కే.డి. నగర్, వైకుంఠపురం పార్కు, రాస్ బిల్డింగ్, తహసీల్దార్ కార్యాలయం రోడ్డు తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, భవన నిర్మాణాల అనుమతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు జరుగుతున్నాయనే పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయం



కార్యదర్శులు నిత్యం ఆయా వార్డుల్లో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఏవైనా కొత్తగా నిర్మాణాలు జరుగుతుంటే అనుమతులు పరిశీలించాలని అన్నారు. భవన నిర్మాణాల్లో ప్లాన్ లోని నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువల్లో చెత్త తొలగించాలని, మరమ్మత్తులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.లు మహేష్, లలిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, సర్వేయర్



కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# రంజాన్ ఉపవాసాలు ప్రారంభం.

## శనివారం కనిపించిన నెలవంక

**పాములపాడు మార్చి 01 (పల్లెవెలుగు** :-శుక్రవారం సౌదీ అరేబియాలో, శనివారం మన భారతదేశంలో నెలవంక కనిపించిందని ముఫ్తీ నూర్ మొహమ్మద్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ముఫ్తీ నూర్ మొహమ్మద్ మాట్లాడుతూ శనివారం నుండి సౌదీ అరేబియా వంటి అరబ్ దేశాలలో, ఆదివారం నుండి మన భారత దేశంలో రంజాన్ ఉపవాసాలు(రోజాలు) ప్రారంభమయ్యాయి అన్నారు. నెలవంక కనపడిన రోజు నుండి మళ్లీ నెలవంక కనపడే రోజు వరకు ప్రతిరోజు రాత్రి ఇషా నమాజ్ తర్వాత, తరావీహ్ నమాజ్ 20 రకాతులు దివ్య ఖురాన్ కంఠస్థ పఠనము ఉంటుందన్నారు. రంజాన్ మాసము ప్రారంభం కావడంతో మసీదులు రకరకాల డెకరేషన్ తో, అన్ని హంగులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పట్టణ మసీదులు మొదలుకొని, మారుమూల గ్రామాల్లో ఉన్న మసీదులలో కూడా నమాజులు చదివేయడానికి ఇమామ్ లను, మౌజాన్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి మసీదులో కూడా ప్రయాణంలో ఉన్న వాళ్ళకి, కొత్త వాళ్లకి సేహరి భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.





# కామన్ పీజీ సెట్ రద్దు చేయాలి.

**యూజీసీ ముసాయిదాను ఉపసంహరించుకోవాలి.**

**జీవో నెం.77 ను రద్దు చేయాలి.**

**కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో ఉన్నత విద్యకు అధిక నిధులు కేటాయించాలి.**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్**

కర్నూలు పల్లెవెలుగు ......కామన్ పీజీ సెట్ ను తక్షణమే రద్దు చేయాలని, పీజీ ప్రవేశ పరీక్షలను యూనివర్సిటీలకే అప్పజెప్పాలని యూజీసీ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని, జీవో నెంబర్. 77 ను తక్షణమే రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో ఉన్నత విద్యకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాయలసీమ విశ్వవిద్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి నాగార్జున, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కన్వీనర్ రామక ృష?, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం నాయకులు రాజీవ్, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు రామరాజు లు హాజరై, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత విద్యను నిర్వీర్యం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన కామన్ పీజీ సెట్ పేరుతో అన్ని యూనివర్సిటీలను ఉమ్మడిగా ప్రవేశ పరీక్షలను నిర్వహించడం జరిగిందని, దీని ద్వారా పీజీ విద్యలో ప్రవేశాలు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పీజీ ప్రవేశ పరీక్షలను యూనివర్సిటీలే నిర్వహించే స్వేఛ ఉన్నప్పుడు ప్రవేశాల కోసం విద్యార్థులు పోటీపడేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని అన్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 77 పేరుతో రాష్ట్రంలో ఉండే పీజీ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. దీని ద్వారా పీజీలో ప్రభుత్వ సీటు రాకపోతే, ప్రైవేట్ యూనివర్సిటీలో చేరే అవకాశం ఉంటుందనే ధీమాతో ప్రైవేటు యూనివర్సిటీలలో చేరడం జరుగుతుందని, కానీ గత ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా జీవో నెంబర్ 77 ను అమలు చేశారని అన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తామని అనేక ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ, కానీ వారు చెప్పే మాటలకు, చేసే పనులకు ఏమాత్రం పొంతనలేదని అన్నారు. కొఠారి కమిషన్ చెప్పిన విధంగా విద్యారంగానికి కేంద్రంలో 10 శాతం, రాష్ట్రంలో 30 శాతం, నిధులు కేటాయించాలని సూచనలు ఇవాళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటికి భిన్నంగా కేటాయించడం జరుగుతుందని వారు అన్నారు. నిన్నటి రోజున ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో కేవలం 10 శాతం నిధులు కేటాయించి, చేతుల దులుపుకున్నారని, “నేతి బీరకాయలో నెయ్యి” ఉన్న చందంగా విద్యార్థులకు మొండి చేయి చూపించారని అన్నారు. అదేవిధంగా ఉన్నత విద్యకు 900 కోట్ల రూపాయలు అవసరమైతే, కేవలం 200 కోట్ల



రూపాయలు మాత్రమే నిధులు విడుదల చేయడం దుర్మార్గమని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూజీసీ ముసాయిదా లో అంశాలు చాలా విచిత్రకరమైనవిగా ఉన్నాయని, 10 సంవత్సరాలపాటు విద్యారంగంలో కానీ, అడ్మినిస్ట్రేషన్ లో కానీ, వ్యాపార రంగంలో కానీ అనుభవం ఉంటే వారిని వీసీలుగా నియమించుకోవచ్చు అనే నిబంధన పూర్తిగా విద్యారంగానికి విరుద్ధమని అన్నారు. కావున తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూజీసీ ముసాయిదా ను ఉపసంహరించుకోవాలని, ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని, కామన్ పీజీ సెట్ ను రద్దు చేసి, పీజీ ప్రవేశ పరీక్షలను యూనివర్సిటీలకే అప్పజెప్పాలని, కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో ఉన్నత విద్యకు అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు, లేనిపక్షం లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి,యువజన సంఘాలను ఏకం చేసి, ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్,యూనివర్సిటీ నాయకులు ఈశ్వర్,ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్, ఏఐఎస్ఏ నాయకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ డిగ్రీ కళాశాల లో ఘనంగా సిగ్మ సైన్స్ డే -2 కే 25



నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . (పల్లెవెలుగు ):నంద్యాల రామక ృష? డిగ్రీ కళాశాల నందు శుక్రవారం ఘనంగా సిగ్మ సైన్స్ డే -2 కే 25 కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కేబీవి సుబ్బయ్య , కన్వీనర్ విజయ్ కాంత్ మరియు ఆంధ్ర లయోలా కాలేజ్ విద్యార్థులు, ఎస్వీవై రెడ్డి కళాశాల విద్యార్థులు, మరియు రామక ృష? డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పి పి టి ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్పో, పోస్టర్ మేకింగ్, ఆన్ ది స్పాట్ స్కెచ్,క్విజ్ పోటీలను ఎంతో చక్కగా నిర్వహించారు .ఈ పోటీలలో ఆంధ్ర లయోలా కాలేజ్ విద్యార్థులు, ఎస్వీవై రెడ్డి కళాశాల విద్యార్థులు,మరియు రామక ృష? డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆంధ్ర లయోలా కాలేజ్ (విజయవాడ) విద్యార్థులు వారు ఈ సిగ్మా సైన్స్ ఫెస్ట్ కార్యక్రమానికి విచ్చేసినందుకు వారి అనుభూతులను తెలియజేశారు. మాకు ఇక్కడికి రావడం ఎంతో ఆనందంగా ఉంది, మేము ఇక్కడికి వచ్చినప్పుడు ఈ కళాశాల విద్యార్థులు మమ్మల్ని ఎంతో చక్కగా ఆహ్వానించారు, మేము అడిగిన ఎటువంటి ప్రశ్నలకైనా ఎంతో చక్కగా సమాధానాలు ఇచ్చారు, మేము కాంపిటీషన్స్ మరియు గేమ్స్ లో కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నాము, మరియు విజయ్ కాంత్ కూడా మాకు ఎంతో సపోర్ట్ చేశారు, మేం ఇక్కడికి రావడం మాకు చాలా ఆనందాన్ని కలిగించింది అని తెలిపారు.ఎస్వీవై రెడ్డి కళాశాల (నంద్యాల)విద్యార్థులు మాట్లాడుతూ మేము ఈ సిగ్మా ఫెస్ట్ కార్యక్రమానికి వచ్చినప్పుడు ముందు ఎంతగానో భయపడ్డాం ఎలా ఉంటుంది అని కానీ ఇక్కడ మమ్మల్ని అందరూ రిసీవ్ చేసుకున్న దాన్నిబట్టి మాకు ఎంతో బాగా అనిపించింది మేము అన్ని గేమ్స్ లోను మరియు కాంపిటీషన్స్ లోనూ ఎంతో చక్కగా మరియు ఆనందంగా పాల్గొన్నాము, ఇక్కడ విద్యార్థులు కానీ ఉపాధ్యాయులు కానీ మమ్మల్ని రిసీవ్ చేసుకుని మాతో మాట్లాడే విధానం మాకు ఎంతో బాగా అనిపించింది అని తెలిపారు.కళాశాల డైరెక్టర్ జి హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించినందుకు డిపార్ట్మెంట్ ఆఫ్ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అలాగే వివిధ కళాశాల నుంచి ఇక్కడికి రావడానికి ఎంతో ఉత్సాహం చూపించిన విద్యార్థులకు నా అభినందనలు.మీరు ఇక్కడికి వచ్చి మీ ప్రతిభను చూపించడానికి ఇది ఒక మంచి వేదికగా ఉపయోగపడిందని కోరుకుంటున్నాను.మీరు ఇలాగే మా కళాశాలకు మళ్ళీ రావాలి అని కోరుకుంటున్నాను. సైన్స్ లో మనం ఇప్పటికీ ఎన్నో కొత్త కొత్త మార్పులను కనుగొన్నం,ఇంకా కనుగొంటూ ఉన్నాం.మీరు కూడా ఇటువంటి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకొని ,కనుగొనాలి అని,అలాగే ఇక్కడికి వచ్చి కాంపిటీషన్స్ లో పాల్గొన్న విద్యార్థులు అందరికీ నా అభినందనలు ,మీరు గెలవడం లేదా ఓడిపోవడం తర్వాత విషయం మీరు పాల్గొన్నందుకు నా అభినందనలు మీరు ఇలాగే అన్నింటిలో పాల్గొనాలి అని తెలిపారు.



# మున్సిపల్,మార్కెట్ యార్డ్ పై మంత్రి నారా లోకేష్ కు మెమొరాండం



**...నంద్యాల సమస్యలపై నారా లోకేష్ ప్రత్యేక దృష్టి.**

**...మంత్రి లోకేష్ కు పూర్తి ఆదారాలు ఇచ్చిన మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి.**

నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . (పల్లెవెలుగు ):కర్నూల్ జిల్లా మంత్రాలయంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.హెలిప్యాడ్ వద్ద మంత్రి నారలోకేష్ కు కర్నూల్,నంద్యాల జిల్లా నాయకులు స్వాగతం పలికారు.మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని,పీఠాధిపతి తో ఆశీర్వాదాలు తీసుకున్నారు.అనంతరం ముఖ్యనేతలతో మాటా మంతి మాట్లాడారు.ఈ సందర్భంగా మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి ఆయన వద్దకు వెళ్లి నంద్యాలలో జరుగుతున్న తతంగం ఆయన ద ృష్టికి తీసుకొచ్చారు.నంద్యాల మున్సిపాలిటీలో గత అయిదేళ్లుగా జరిగిన దోపిడీ,ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు,మార్కెట్ యార్డ్ లో గడువు ముగిసినా శిల్పా కుటుంభం నిర్వహించే శిల్పా సహకార,శిల్పా మహిళా బ్యాంక్,శిల్పా రైతు సహకార పై పూర్తి ఆధారాలతో మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మంత్రాలయంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమానికి రావడంతో ఆయనను కలిశానని అన్నారు.ప్రధానంగా మున్సిపాలిటీ లో జరిగిన దోపిడీ,మార్కెట్ యార్డ్ లో శిల్పా కుటుంభం గడువు ముగిసినా ఖాళీ చేయకుండా ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదని పూర్తి



ఆధారాలతో సహా మంత్రి నారాలోకేశ్ కు అందించానని అన్నారు.నంద్యాల సమస్యలపై ప్రత్యేక ద ృష్టి కేంద్రీకరించి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారని పేర్కొన్నారు.

# సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లను పోరాడి సాధించుకున్న కార్మికులు

**-సిఐటియు**

నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . (పల్లెవెలుగు ):గత 13 నెలలుగా పెండింగ్లో ఉన్న సివిల్ సప్లై హమాలిలకు పెంచాలని కోరుతూ గత నెల 20 నుండి నిన్నటి వరకు పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కూలిరేట్లను పెంచినందుకు టేక్కే మార్కెట్ యార్డు నందు పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీలు, సిఐటియు నాయకులు సీట్లు పంపిణీ చేసుకుని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట. మద్దులు,పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్,కార్యదర్శి కె. మహమ్మద్ గౌస్, యూనియన్ కార్యదర్శి గోపాల్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తున్న నేటి వరకు గత ప్రభుత్వం పెంచిన కూలిరెట్ల ను విడుదల చేయడంలో నిర్లక్ష్యం తగదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ,గత 13 నెలలుగా పెండింగ్లో ఉన్న కూలీల నిధులను విడుదల చేయకపోవడం వలన హమాలి కార్మికుల



కుటుంబాలు రోడ్డున పడ్డాయని, గత పది రోజులుగా చేస్తున్న సమ్మెకు స్పందించి హమాలీల కూలి రేట్లు క్వింటాల్ కు 25 నుండి 28 రూపాయలకు పెంచడం, స్వీటు రు 1300 నుండి 1500/ లకు , దసరా బోనస్ రు. 6000 నుండి 6500/ లకు, గన్నీ ( బేల్ కు )రు 50 నుండి 55/లకు, పామాయిల్ బాక్సె కు రు. 0.50 నుండి 0.75 పైసలు, ప్రతి ఎం ఎల్ ఎస్ పాయింట్ కు మంచినీటికి నెలకు 600 నుండి 1000/-లకు, ప్రతి హమాలీ కి మూడు జతల యూనిఫాం తో పాటు స్వీపర్ కు ప్రస్తుతం అమలవుతున్న వేతనంపై రు. 1000/-లు అదనంగా పెంచేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అలాగే పెరిగిన కూలిరేట్లకు సంబంధించి 2024 జనవరి 1 నుండి ఎరియర్స్ చెల్లించేందుకు కూడా జీవోలో పేర్కొన్నారు. ఈ అగ్రిమెంటు రెండు సంవత్సరాలు కొనసాగుతుందని కూడా స్పష్టంగా జీవోలో అన్నారు.అయితే యూనిఫామ్ టీచింగ్ చార్జీ గురించి జీవోలో పేర్కొనలేదు. టీచింగ్ చార్జి పెంపుదల విషయం కూడా అశ్రద్ధ చేయకుండా త్వరలో పెంచి ఉత్తర్వులు జారీ చేయాలని . కూలి రేట్ల పెంపు జీవో జారీ చేయడానికి క ృషి చేసిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్ మరియు ఎండి లకు ఇతర అధికారులకు ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ హమాలీల యూనియన్ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

## పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేసే బడ్జెట్

**-విద్యార్థులు, రైతులు, మహిళలకు బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వడంపై అభినందలు**

**-అభివృద్ధి, సంక్షేమంతో పాటు సాగునీటి రంగాన్ని గాడిలో పెట్టే బడ్జెట్**

**-యూనివర్సల్ స్టూడెంట్స్ యూత్ యూనియన్ (యు.ఎస్.వై.యు) నంద్యాల , కర్నూలు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ముద్దం నాగ నవీన్**



నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . (పల్లెవెలుగు ):ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉందని. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా పేద వర్గాలకు మేలు చేయడంతో పాటు అభివ ృద్ధి, సంక్షేమానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ లో అగ్ర తాంబూలం వేశారని యూనివర్సల్ స్టూడెంట్స్ యూత్ యూనియన్ (యు.ఎస్.వై.యు) నంద్యాల , కర్నూలు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ముద్దం నాగ నవీన్ అన్నారు.ఈ సందర్భంగా ముద్దం నాగ నవీన్ మాట్లాడుతూ గత అరాచక ప్రభుత్వం వలన రాష్ట్రం అంధకారంలో పడి అప్పుల ఊబిలో కూరుకుపోయిందని. అటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రవేశ పెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ రాష్ట్రాన్ని స్వరా?ంధ్ర దిశగా అడుగులు వేయిస్తుందని. పేదలను పేదరికం నుండి బయట పడేస్తుందని. బలహీన వర్గాలకు బలమై వారు ఆర్థికంగా నిల దొక్కుకునేలా ఉతమిస్తుందని. కూటమి ప్రభుత్వం రైతే ముందు అనే నినాదంతో నడుస్తుందని. బడ్జెట్లో కేటాయింపుల ద్వారా దీన్ని ఆచరణలో చూపించారన్నారు.అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలకు నిధులు కేటాయించి మహిళలు, రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని ప్రజలకు తెలియచేశారని. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివ ృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి వారి సంక్షేమానికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు . చంద్రబాబుకు కూటమి ప్రభుత్వానికి పేదలపై ఉన్న అపారమైన ప్రేమకు ఇదే నిదర్శనం అన్నారు . ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్య, వైద్యం, జీవనోపాధి, నైపుణ్యాభివ ృద్ధి, స్వయం ఉపాధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసి వారి అభివ ృద్ధికి పాటుబడుతూ.. బలహీన వర్గాలకు కొండంత బలమై వారికి సమాజంలో సరైన గుర్తింపును ఇచ్చేందుకు చంద్రబాబు చేస్తున్న క ృషి అభినందనీయం అని నవీన్ కొనియాడారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు







**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మార్చి 01 . (పల్లెవెలుగు ):ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందరాన్నే పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజులపాటు మహిళా సాధికారతపై అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, అడిషనల్ ఎస్పీ మంద జావలి ఆలౌన్స్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు ఆడబిడ్డ పుట్టగానే బిడ్డను అభినందిస్తూ బిడ్డ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. అలాగే గతంలో మహిళలు సాధించిన విజయాలను గుర్తుకు తెచ్చుకుంటూ స్మరించుకోవాలన్నారు. సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలను గుర్తించి సంబంధిత మహిళలకు చేయూతనందించి స్వశక్తితో ఎదిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్త్రీ పారిశ్రామికవేత్తగా రాణిస్తే వేలాది మంది మహిళలను భాగస్వామ్యం చేయడమే కాకుండా సంబంధిత మహిళలు ఆర్థికంగా నిలుదొక్కునేటట్లు చేయొచ్చని కలెక్టర్ తెలిపారు. స్త్రీ పురుష తారతమ్యం లేకుండా పిల్లలను మంచిగా చదివించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజాన్ని ముందుకు నడిపించే స్థాయికి తీసుకురావాలన్న ఆలోచన తల్లిదండ్రుల్లో ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతోందన్నారు. అంతకుముందు ఇండోర్ స్టేడియంలో మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.అడిషనల్ ఎస్పీ మంద జావలి ఆలౌన్స్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేకత, హోదాను, గుర్తింపును తెచ్చుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి సిపిఓ వేణుగోపాల్ భూగర్భజల శాఖ డిడి రఘురాం, ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా, సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి, పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# బైపాస్ రహదారికి నిర్మాణానికి కృషిచేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసిన గడివే మండల టిడిపి నాయకులు..



పల్లెవెలుగు గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం లోని గడివేముల మండలం కి నూతన బైపాస్ నిర్మాణానికి క ృషిచేసిన పాణ్యం ఎమ్మెల్యే చరిత రెడ్డి గారికి మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ఆమెకు ప్రత్యేకత క ృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు ఒంగోలు శ్రీనివాస్ రెడ్డి గారు అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించి ఎమ్మెల్యే గారికి ఎన్నో సంవత్సరాల నుండి గడివేముల మండల ప్రజలు గడివేముల మీదుగా బైపాస్ రావడానికి ఎంతో సంతోషకరం ఉందని ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న వారి కళ నెరవేర్చినందుకు అటు ప్రజలు అంటే గ్రామా నాయకులు మండల నాయకులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు ఈ నిర్మాణానికి 2 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి వీటి నిర్మాణానికి త్వరలోనే పనులను అధికారులు చేపట్టనున్నారు ఈ రహదారి నిర్మాణం వలన గ్రామ గతంలో గ్రామం మీదుగా భారీ వాహనాలు వెళ్లడంతో రెండు మూడు మరణ కూడా జరిగిన సంఘటనలు ఉన్నాయి ఇలాంటివి జరగకుండా గ్రామ ప్రజలు ఎంతో ధర్నాలు చేసిన ఫలితం లేకుండా పోయింది ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా గడివేముల ప్రజల కళా నెరవేర్చిన బైపాస్ నిర్మాణానికి క ృషి చేసిన పాణ్యం ఎమ్మెల్యే చరిత రెడ్డి గారికి కూటమి ప్రభుత్వం తరఫున ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలుపుతూ తెలిపారు ఈ కార్యక్రమంలో పొంగాల శ్రీనివాసరెడ్డి. జయప్రకాశ్ రెడ్డి . ఒడ్డులక్ష్మీదేవి .రామచంద్ర రెడ్డి .సీతారాం రెడ్డి .క ృష?మాచారి గణేష్ రెడ్డి .కంది శ్రీనివాసులు .నారాయణరెడ్డి దాసరి శ్రీధర్ బాబు టిడిపి సోషల్ మీడియా ఆర్గనైజర్. టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేష్ బాబు మంగలి సాములు . ఎలా క ృష?. మరియు టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది



# పారిశుద్ధ్య నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



బనగానపల్లె మార్చి 1 పల్లెవెలుగు బనగానపల్లె పట్టణంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన పారిశుద్ధ్య అభివ ృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు శనివారం బనగానపల్లె పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మంత్రి స్వయంగా పరిశీలించారు. జుర్రేరు వాగులోకి మురికి నీరు కలవకుండా, ప్రత్యామ్నాయంగా కొత్తగా పట్టణంలో నిర్మిస్తున్న ఈ డ్రైనేజీ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు అనంతరం బనగానపల్లెలోని ఆస్థానం వద్ద సీసీ రోడ్ల అభివ ృద్ధి పనులను మంత్రి పరిశీలించి సీసీ రోడ్ల పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని, అదే సమయంలో పనుల నాణ్యతా విషయంలో రాజీపడకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.



# 99 శాతం పెన్షన్లు 1 వ తేదీన విజయంతంగా అందజేస్తున్నాం : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

బనగానపల్లె మార్చి1 పల్లెవెలుగు బనగానపల్లె మండలం నందివర్గం గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందరరేగా నందివర్గంలో పింఛన్ లబ్ధిదారులకు వారి ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత 9 నెలలుగా 1 వ తేదీన 99 శాతం పింఛన్లను లబ్ధిదారులకు వారి ఇంటి వద్దనే సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సాయంతో ఇవ్వడం జరుగుతుందన్నారు. నేడు ఒక్క బనగానపల్లెలో మండలంలోనే దాదాపు రూ. 5.35 కోట్లు ఫించన్ల పంపిణీ కార్యక్రమం ద్వారా అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ ను విజయవంతంగా అమలు చేస్తూ.. ఫించన్ రూ. 4 వేల కు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, పేద ప్రజల అవసరాలను గుర్తించి, వ ృద్ధులు, వికలాంగులను ఆదుకోవాలనే లక్ష్యంతో పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నేడు సంక్షేమం అభివ ృద్ధిని సమపాళ్లలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు.. నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లు పరుగులు పెట్టిస్తున్నామన్నారు.గత 5 ఏళ్లలో గ్రామాల్లో ఒక్క అభివ ృద్ధి కార్యక్రమం చేపట్టి తట్టెడు మట్టి వేసిన పాపాన వైసీపీ ప్రభుత్వం పోలేదన్నారు. పైగా ఆర్థికంగా రాష్ట్రం నష్టపోయేలా నాటి పాలన సాగిందన్నారు.. కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం సహకారంతో, రేయింబవళ్లు కష్టపడుతూ చంద్రబాబు రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత 5 ఏళ్ల పాలనలో పంచాయితీలను, సర్పంచ్ లను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. నేడు పల్లె పండుగ ద్వారా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు వంటి అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బడ్జెట్ లో అన్ని వర్గాలు అన్ని రంగాలకు సమ ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. కానీ కరపత్రిక సాక్షిలో మాత్రం బడ్జెట్ పై కూడా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వై నాట్ 175 అన్న వైసీపీకి 11 సీట్లు ఇచ్చి ప్రజలు ప్రతిపక్షం కూడా లేకుండా పక్కన పెడితే, నేడు ప్రజల తరఫున అసెంబ్లీలో వాయిస్ వినిపించకుండా ఇళ్లల్లో, క్యాంప్ ఆఫీసుల్లో కూర్చొవడం సరికాదన్నారు. వైసీపీకి ప్రజలే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే విషయం మర్చిపోయి, ప్రతిపక్ష హోదా కోసం పోరాటం చేయడం విడ్డూరమన్నారు. గత 9 నెలల పాలనలో రాష్ట్రంలో ఉద్యోగులు, రైతులు అన్ని వర్గాలకు సంత ృప్తికరమైన పాలన అందిస్తున్నామన్నారు..రాబోయే కాలంలో పోలవరం, అమరావతి కూడా పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివ ృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.. ఇదే సమయంలో గత ప్రభుత్వంలో అవినీతిని కూడా వెలికితీస్తామన్నారు నందివర్గంలో గాలికుంటు వ్యాధి నియంత్రణ టీకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నందివర్గం గ్రామంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.



# వెలుగోడు మండల ప్రజలకు ముఖ్య గమనిక




పల్లెవెలుగు వెలుగోడు : మండల పట్టణ ప్రజలకు మంచినీటిని అందించే పంపు హౌస్ క్లీనింగ్ కారణంగా ఆదివారం మండల పట్టణ ప్రజలకు నీటి అంతరాయం ఏర్పడుతుందని పంప్ హౌస్ నిర్వాహకులు తెలిపారు వారు మాట్లాడుతూ శనివారం ఆదివారం పంప్ హౌస్ క్లీనింగ్ చేస్తున్న కారణంగా నీటి విడుదల జరగదని తెలిపారు ఈ విషయాన్ని పట్టణ మండల ప్రజలు గమనించి సహకరించాలని కోరారు సోమవారం యధావిధిగా నీరు విడుదలవుతుందని తెలిపారు

# కుప్పంలో పోలీస్ యాక్ట్ అమలు



కుప్పం, (పల్లెవెలుగు ) మార్చి 01 చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో ఈనెల 31 వరకు పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని డి.ఎస్.పి పార్థసారథి తెలిపారు. కుప్పం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మార్చి నెల 1 నుండి 31వ తేదీ వరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు డీఎస్పీ పార్థసారథి ఓ ప్రకటనలో తెలిపారు . కుప్పం మండలం, గుడుపల్లె మండలం, శాంతిపురం మండలం, రామకుప్పం మండలం పోలీస్ స్టేషన్ ల పరిధిలో అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు ర్యాలీ నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీ మద్దిలేటయ్య ఆదాయం 3 లక్షల 85 వేలు.

## శ్రీ మద్ధిలేటీ స్వామికి 467 గ్రాముల వెండి వస్తువులు సమర్పించిన భక్తులు.





బేతంచెర్ల మార్చి 1( పల్లెవెలుగు ) బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసి ఉన్న, శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానమునకు, సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి,శ్రీ మద్దులేటి స్వామిని మరియు మహాలక్ష్మమ్మ అమ్మవార్లనుఅధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. శనివారం వేకువజాముునుండే భక్తులు పుణ్య స్థానాలు ఆచరించి,వారి వారి మొక్కులగు గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు, తలనీలాలు వంటి మొక్కులను చెల్లించు కున్నారు. తద్వారా శ్రీ స్వామి వారిసేవా టికెట్లు, లడ్డుప్రసాదములు, రూముల బాడుగలు మొద ౯లగు వాటి ద్వారా శ్రీ స్వామివారికి 3 లక్షల 85వేల170 రూపాయలు ఆదాయం సమకూరిందని ఉప కమిషనర్ %ఢ% శ్రీ మద్దిలేటి స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం.రామాం జనేయులు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రం, జోగులాంబా జిల్లా యరవళి మండలం, వేముల గ్రామానికి చెందిన రామ మూర్తి మరియు ఎన్. మౌనికలు శ్రీస్వామివారికి 467 గ్రాములవెండి వస్తువులను సమర్పించారని ఆలయ ఈవో ఎం. రామాంజనేయులు తెలిపారు.

# ఒకటవ తారీఖున నే పెన్షన్ భరోసా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

## రాబోయే రోజుల్లో వైసిపికి 11 సీట్లు కాదు కదా ఒక్క సీటే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ










పల్లెవెలుగు ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 1, రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ఒకటవ తారీఖున నే పెన్షన్ దారులకు పెన్షన్ యిస్తారన్నా భరోసా కల్పించిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని పెన్షన్ లు పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టైం కు పెన్షన్ ఇస్తారో, ఇవ్వరో పక్కన పెడితే పింఛన్లు ఉంటాయో తీసివేస్తారో అనే భయం ప్రజల్లో ఉండేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లోబడ్జెట్ లో ఉన్న కూడా ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కలగ కుండా ఒకటో తారీఖున పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో వైసీపీ కీ 11 సీట్లు కాదు కదా కేవలం ఒక్క సీటుకే ప్రజలు పరిమితం చేస్తారని ఏద్దేవా చేశారు. వైసీపీ నాయకులు సూపర్ సిక్స్ పథకాల గురించి మాట్లాడే ముందు తెలుసుకొని మాట్లాడాలని, ఉచిత గ్యాస్ సిలిండర్లలో ఆల్రెడీ ఒకటి ఇచ్చామని అన్నారు. అలాగే తల్లికి వందనం త్వరలోనే ఇస్తామని, సూపర్ సిక్స్ పథకాల్లో ఏమైతే ఇస్తామని చెప్పామో ప్రతి ఒక్కటి అమలు చేసి చూపిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ మున్సిపల్ సిబ్బంది బాలస్వామి పెన్షన్ పంపిణీ అధికారులు, టిడిపి కౌన్సిలర్లు హుస్సేన్ భాష నాయకులు రామక ృష? రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి నాగిరెడ్డి పల్లె శేఖర్ రెడ్డి , సోముల శేఖర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు గుండా మనీ శబరిష్ సత్యం,గుండా ప్రదీప్ ఆచారి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిస్కారానికి అందుబాటులో వుంటా

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

## ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పథకాలు అందిస్తాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 1, పల్లెవెలుగు : ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ మండలం అహోబిలం లో ప్రజా సమస్యల పరిస్కార వేదిక నిర్వహించారు. ఈ వేదికలో ఆళ్లగడ్డ మండల ప్రజలు వారి సమస్యలను వినతి పత్రాల ద్వారా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు అందించారు.

ఆమె వినతి పత్రాలను సంబంధిత అధికారులకు అందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజలెవరు ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేనివారు, అర్హులై పింఛన్లు రానివారు, ఇల్లు లేనివారు ఎవరు ఆళ్లగడ్డ తాలూకాలో ఉండకుండా చూసుకుంటానని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తామని అన్నారు. ప్రజలు పార్టీలకు అతీతంగా ఎవరైనా వచ్చి మాతో పనులు చేపించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం తాసిల్దార్ పి జ్యోతి రత్నకుమారి గ్రామీణ ఎస్సై హరిప్రసాద్ అన్ని శాఖల అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థులతో ఫోన్లో మాట్లాడిన నంద్యాల ఎంపీ

పల్లెవెలుగు వెలుగోడు: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థులతో శనివారం నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి ఫోన్లో మాట్లాడారు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాసిన అనంతరం పరీక్షలు ఎలా రాశారని విద్యార్థులను ఆమె అడిగారు ఉపాధ్యాయులు చెప్పిన జాగ్రత్తలను పాటిస్తూ పరీక్షల్లో చక్కటి ఫలితాలు సాధించాలని సూచించారు ఏవైనా ఇబ్బందులు ఉంటే తన ద ృష్టికి తీసుకురావాలని తెలిపారు.



# నేత్ర శోభితంగా మహానందీశ్వరుని తెప్పోత్సవం వేడుక



మహానంది మార్చి 1 పల్లెవెలుగు నూతన దంపతులైన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లు శనివారం రాత్రి రుద్రగుండం కోనేరులో విహారించారు.శ్రీ స్వామీ అమ్మవార్లకు నంది తీర్థంలోని తెప్పోత్సవం వేదికపై కొలువుదీర్చి వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ,శాంతారామ్ భట్,నాగేశ్వర్ శర్మ లు ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డిచే ప్రత్యేక పూజలు నిర్వహించి,మంగళ హారతులు సమర్పించారు.అవ్వారు గౌరీనాథ్,సరస్వతి దంపతులు,అవ్వారు గౌతమ్,పవిత్ర దంపతులు తెప్పోత్సవం దాతలుగా వ్యవహరించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తెప్పోత్సవం వేడుకను వీక్షించారు.దాతలకు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి సన్మానించారు.వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, దేవిక,దేవస్థానం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.